18వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం | బాపట్ల

శుక్రవారం 4 అక్టోబరు 2024 | పేజీలు 8




## శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా ప్రారంభమైన శ్రీ దేవీ శరన్నవరాత్రులు

### బాలత్రిపురసుందరి దేవి ఆకాంకరణతో భక్తులకు దర్శనం

### బాలికలకు నవదుర్గ పూజలు నిర్వహించిన శిద్ధా లక్ష్మి పద్మావతి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో గురువారం నుంచి శ్రీ దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మి పద్మావతి దంపతులు క్షేత్రంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవాలలో భాగంగా శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. గురువారం ఉదయం శ్రీ వాసవి అమ్మవారికి పాంచామృత సుగంధ ద్రవ్యాల అభిషేకాలు నిర్వహించి తదుపరి అమ్మవారికి శ్రీ చక్రార్చన సాయంత్రం ఉభయదాతలతో కుంకుమ అర్చన, అర్యవైశ్య మహిళలతో సామూహిక శ్రీ లలితా సహస్ర నామ సోత్రం, పారాయణం, నైవేద్యం, హారతి, తీర్థ ప్రసాదాల వినియోగం, బాలికలకు నవదుర్గ పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం రెండో రోజు శ్రీ గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కలిగిస్తారని అర్చకులు తెలిపారు. దేవి శరన్నవరాత్రుల పునస్కారించుకొని శ్రీ హరిహర క్షేత్రం విద్యుత్ దీపాలతో అలంకరణతో క్షేత్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. దర్శనం కోసం మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అల్పాహారం, వాహన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా వెంకట పద్మజ సువర్చల, అరుణ, ఆర్యవైశ్య మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కాపాడుదాం: రవిశంకర్

### పవన్‌కళ్యాణ్ వారాహి సభను వీక్షించేలా ఒంగోలులో ఎల్ఈడీ స్క్రీన్లు



ఒంగోలు, మేజర్‌న్యూస్: సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా గురువారం తిరుపతిలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ వారాహి సభను ఒంగోలు నగరంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, రవి శంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్ ఆధ్వర్యంలో లాయర్ పేట సాయి బాబా గుడి వద్ద, సంతపేట నాటు బాబురావు పార్క్ వద్ద, గంటపాలెం పార్వతమ్మ గుడి వద్ద, రవి ప్రియ మాల్ వద్ద ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. ఈ ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు స్క్రీన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం భక్తుల మనోభావాలకు పెద్దపీట వేస్తుందని, అలానే గత ప్రభుత్వంలో టీటీడీలో జరిగిన అక్రమాల మీద విచారం బాధ్యుల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ మిగతా 3లో

## రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాలన - చివరి భూములకు సాగునీరు అందిస్తాం

### రైతు ప్రయోజనాలకు పెద్దపీట: ఎమ్మెల్యే ఏలూరి - పలు కుటుంబాలకు పరామర్శ, ఓదార్పు

పర్చూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముఖ్య మంత్రి చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం పలు సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి ఆయన అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి అధికారులను ఆదేశించారు.చిన్నగంజాం మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. పలు కుటుంబా లను పరామర్శించిన ఆయన ధైర్యం చెప్పి ఓదార్చారు.





ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కంకణం కట్టుకున్నారన్నారు. నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. నూతన పరిశ్రమల ఏర్పాటు కు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపి, పేదరికం లేని సమాజం కోసం పాటుపడుతున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తూ మిగతా 3లో



## రైతన్నకు అండగా ప్రభుత్వం

### అధిక దిగుబడులు వచ్చేలా సాగులో మెళకువలు పాటించాలి

### రైతులకు అవసరమైన రుణ సదుపాయం కల్పిస్తాం

### మోటుమాలలో 'పొలం పిలుస్తుంది'లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : రసాయనాలు వినియోగాన్ని తగ్గించి పంటల దిగుబడులు పెరిగేలా రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వడమే లక్ష్యంగా 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. గురువారం కొత్తపట్నం మండలం మోటుమాలలో నిర్వహించిన 'పొలం పిలుస్తుంది' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించేలా అధికార యంత్రాంగం రైతుల వద్దకు రైతుల వద్దకు వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. వ్యవసాయంలో సుస్థిరాభివృద్ధి సాధించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఈ దిశగా రైతులకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని కూడా అందుబాటులోకి తెచ్చి వినూత్న సాగు విధానాలను చేరువ చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, జిల్లా మత్స్యశాఖ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఏ.పి.ఎం.ఐ.పి. పి.డి. పి.వి.రమణ, ఎల్.డి.ఎం. డి.రమేష్ ఏ.పి.పి.ఎస్.ఎఫ్. డి.పి.ఎం. సుభాషిణి, ఆత్మ, పశుసంవర్ధక శాఖల స్థానిక అధికారులు మాట్లాడుతూ తమ శాఖల వారీగా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా మిగతా 3లో



## ప్రాణాలైనా అర్పిస్తాం.. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

మూడో రోజుకురి చేరిన నిరసనదీక్షలు 8లో...

## సాయిబాబా వారి 106వ ఆరాధనోత్సవాలు ప్రారంభం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలో వేంచేసి యున్న శ్రీషిర్డి సాయిబాబా వారి దేవస్థానంలో 106 వ ఆరాధనోత్సవం గురువారం ప్రారం భమయ్యాయి.సందర్భంగా ఉదయం బూర్లె అరుణ కుమారి-సత్యనారాయణ దంపతులు జ్యోతి ప్రజ్వలనను గావించారు.పతాకా విష్కరణను మాజేటి వెంకటేశ్వరరావు-ప్రభావతి దంపతులు చేశారు.పూజా కార్యక్రమాలను దేవస్థాన ప్రధాన అర్చకులు మురికిపూడి దుర్గాప్రసాద్ శర్మ,వారి బృందం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను దేవస్థాన అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి మెంట సాంబశివరావు,కోశాధికారి బూర్లె కిరణ్ కుమార్, ఉపాధ్య క్షులు బట్టు రమేష్ బాబు సహాయ కార్యదర్శి చన్నగిరి పాపారావు దేవస్థాన మహిళా కమిటీ సభ్యులు పంచుమర్తి పద్మావతి, మానేపల్లి ధనలక్ష్మి, ఉల్లంగుంట కోటేశ్వరి, కౌతరపు శశికళ తదితరులు పర్యవేక్షించారు.

## రేపల్లె - హైదరాబాద్ బిహెచ్ఎల్‌కు నూతన సూపర్ లగ్జరీ సర్వీస్



రేపల్లే, మేజర్‌న్యూస్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సహకారముతో రేపల్లె నుండి హైదరాబాదు బీహెచ్ఈఎల్ (వయా- నగరం, చెరుకుపల్లి,తెనాలి, విజయవాడ) కు మరో కొత్తగా సూపర్ లగ్జరీ సర్వీసును ఈనెల నాలుగో తేదీ శుక్రవారం ప్రారంభి ంచడం జరుగుతుందని రేపల్లె ఆర్టీసీ డిపో ఇన్చార్జి మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. కావున రేపల్లె పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్టీసీని ఆదరించవలసిందిగా డిపో మేనేజర్ కోరారు. సమయము రాత్రి 7:30 గంటలకు రేపల్లెలో, రాత్రి 8:15 గంటలకు బీహెచ్ఈఎల్ లో బయలుదేరు తుం దని రేపల్లె ఆర్టీసీ డిపో ఇన్చార్జి మేనేజర్ రాజశేఖర్ తెలిపారు.

## కార్మిక సంఘం జిల్లా అధ్యక్షునిగా"గద్దె" - కార్యదర్శిగా మురుగుడు





భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో గురువారం జరిగిన కార్యక్రమంలో చేనేత మహాసభ జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం బాపట్ల జిల్లా కమిటీ అధ్యక్షులు గా గద్దే హేమసుందరబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా దీపాల సత్యనారాయణ,ప్రధాన కార్య దర్శిగా మురుగుడు సత్యనారాయణ,సహాయ కార్యదర్శి గా గొట్టుముక్కల మురళి, జిల్లాకమిటీ సభ్యులుగా బట్టు నాగమల్లేశ్వరరావు,ఎర్రం రాధాకృష్ణ,ఐ.వి ప్రసాదరా వు,పి కొండయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎంపీడీవోను సత్కరిస్తున్న ఎంపీపీ,సిబ్బంది



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గా పనిచేస్తున్న గుమ్మా చంద్రశేఖర్ సాధారణ బదిలీల్లో భాగంగా పొన్నూరు మండలానికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయనను ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వర రావు,కార్యాలయ సిబ్బంది శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎండి ఓ మృదు స్వభావి,స్నేహశీలి అన్నారు. అదే విధంగా కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తున్న భార్గవ్ కొల్లూరు మండలానికి బదిలీ కావడంతో భార్గవ్ను కూడా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఏవో జలజ, పంచాయతీరాజ్ ఏఈ రామచంద్రరావు,హౌసింగ్ ఏఈ రావూరి సౌమ్య,టిఏ సుధీర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా కొరకు పారదర్శకంగా మృతులను తొలగిస్తున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితాపై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో స్థానిక కలెక్టరేట్ లో గురువారం జరిగింది. ఓటర్ల జాబితా నవీకరణపై కసరత్తు ప్రారంభించామని జిల్లా కలెక్టర్ చెప్పారు. రాజకీయ పార్టీల సమక్షంలో ప్రక్రియ సాగుతుందని, అందరూ సహకరించాలన్నారు. 1,500 మంది ఓటర్లు దాటితే ఆ ప్రాంతంలో మరొక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలనే నిబంధనల మేరకు ఆరు పోలింగ్ కేంద్రాలపై ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదన పంపుతున్నామన్నారు. మృతులను, శాశ్వతంగా వలసలు వెళ్లిన వారిని జాబితా నుంచి తొలగిస్తామన్నారు. అదే మాదిరిగా నూతన ఓటర్లు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఆరు నెలలుగా నివాసం ఉంటే ఓటర్ల జాబితాలో చేరుస్తామన్నారు. డబల్ ఎంట్రీలు, ఫోటోలు, ఇతర ఫిర్యాదులు, అభ్యంతరాలపై పరిశీలన చేస్తామన్నారు. ఇప్పటికే 6,439 దరఖాస్తులు రాగా, విచారణ వేగంగా చేస్తున్నామని 623 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల కొరకు ముసాయిదా ఓటర్ల జాబితాను నవంబర్ 6న ప్రచురిస్తామన్నారు. తదుపరి అభ్యంతరాలపై ఫిర్యాదులను స్వీకరిస్తామన్నారు. డిసెంబరు 30వ తేదీన తుది జాబితా విడుదల చేస్తామన్నారు. అత్యంత పారదర్శకంగా జరిగే ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ పి. గ్లోరియా, పర్చూరు ఇ ఆర్ ఓ చంద్రశేఖర్, ఏ ఇ ఆర్ ఓలు పాల్గొన్నారు.

# ఏపీ ఎస్ఎస్‌టిఎఫ్ సాంఘిక శాస్త్రంలో సిలబస్ ను తగ్గించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జనవాణి జనసేన భరోసా సామాన్యుల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కార్యక్ర మంలో భాగంగా గురువారం మంగళగిరిలో నున్న రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం తరపున సాంఘిక శాస్త్రంలో సిలబస్ తగ్గిం చాలని వినతి పత్రంనుజనసేన పార్టీ పి గన్నవరం ఎమ్మెల్యే వి సత్య నారా యణ కు గురువారం అందజేయడం జరిగిం దని రాష్ట్ర అసో సియేట్ అధ్యక్షులు గుర్రం మురళీ మోహన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యా ప్తంగా మారిన పదవ తరగతి సాంఘిక శాస్త్రం సిలబస్ లో పాఠ్యాంశాలు ఎక్కువగా ఉన్నాయని,ప్రతి 10 సెక్షన్లకు ఒకే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు బోధించడం,117జీవో వల్ల ప్రాథమిక పాఠ శాలలో ఉన్న 3,4,5 తరగతులను హైస్కూల్లో విలీనం చేయ డం వల్ల 3 వ తరగతి నుండి10 వ తరగతి వరకు ఒక సాం ఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు బోధించడం పని భారమ వుతుందన్నారు. మారిన నూతన సిలబస్ ప్రకారం రోల్‌తో సంబంధం లేకుండా ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయిం చాలని, విద్యార్థులు, ఉపాధ్యాయులకు భారంగా ఉన్న సిలబస్ ను తగ్గించాలని,హిందీలో సిలబస్ తగ్గించిన విధం గా తగ్గించాలని వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"రాష్ట్ర విద్యా శాఖకు తప్పనిసరిగా సిఫార్సుచేస్తామని తెలియజేయడం జరిగిందని మురళీమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోసెస్,తదితరులు పాల్గొన్నారు.

# అన్నకాంటీన్ నిర్వహణకు దాతల సాయం



రేపల్లే, మేజర్‌న్యూస్: పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ నిర్వహణకు దాతలు అందిస్తున్న సాయం అభినందనీయమని రెవిన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో దివంగత మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి కృష్ణ కుమారి జ్ఞాపకర్థం ఆమె మనవరాలు దేవినేని గీతా స్వర్ణ, మనవడు దేవినేని హర్షవర్ధన్ లు పేదలకు అన్నం పెట్టె అన్న క్యాంటిన్ నిర్వహణకు రూ 50 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 175 అన్న క్యాంటీన్ లను ప్రభుత్వం పేదల కోసం ఏర్పాటు చేసింది అన్నారు. ఐదు రూపాయలకే ఉదయం బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్నం లంచ్ సాయంత్రం డిన్నర్ లను అందిస్తున్నాయని చెప్పారు. విరాళాలు అందజేస్తున్న దాతలను స్ఫూర్తిగా తీసుకొని మరి కొంతమంది ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలతో ప్రమాదకరమైన జబ్బులు



నగరం, మేజర్‌న్యూస్: మాదక ద్రవ్యాలు సరఫరా చేసేవారు యుక్తవయసున్న వారిని లక్ష్యంగా చేసుకుని మాదకద్ర వ్యాలు అలవాటుచేస్తారని, అందుకు బానిసలుగా మారిన యువత ప్రమాదకరమైన జబ్బులతో తీవ్ర అనారోగ్యానికి గురౌతారని రేపల్లె రూరల్ సిఐ ఆర్. సురేష్‌బాబు హెచ్చరించారు. గురువారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల విద్యార్థుల హాస్టల్‌లో నిర్వహించిన మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమంలో సురేష్‌బాబు పాల్గొని మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు అలవాటుపడ్డ వారికి కఠిన శిక్షలుంటాయని, శారీరక, మానసిక రుగ్మతలకు లోనౌతారంటూ వాటికి దూరంగా ఉండాలని కోరారు. వీటికి అలవాటుపడ్డ యువత ఏకాగ్రత కోల్పోయి చదువుపై శ్రద్ధచూపలేక అచేతనంగా మిగిలిపోతారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ డి. భార్గవ్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, డిప్యూటీ వార్డెన్ పులి నాగరాజు, వి. సాంబమూర్తి, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుల సమస్యలు పరిష్కరించాలి: జెల్ది భాగ్య శ్రీధర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుల సమ స్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్. రాష్ట్ర సిపిఐ సమితి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణం శృంగారపురం సిపిఐ జిల్లా కార్యాలయం నందు నిర్వహించిన పత్రిక సమావేశంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని కాంట్రాక్ట్ విధానంలో ఉమ్మడి గుంటూరు జిల్లా డిఎంఈ, ఎపివివిపి, డిపిహెచ్, ఎన్హెచ్ఎం విభాగాలలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సు లుగా దాదాపు దశాబ్దకాలం పైబడి విధులు నిర్వర్తిస్తున్నారు. కరోనా మహమ్మారి వంటి విపత్కర పరి స్థితుల్లో వీరి సేవలు ఎనలేని వి. కాంట్రాక్టు స్టాఫ్ నర్సులను రెగ్యులరైజ్ చేయాలని, కాం ట్రాక్ట్ నర్సి ంగ్ ఉద్యోగులకు 100% గ్రాస్ జీతం అమలు చేయాలని, పరస్పర అంగీకార బదిలీలు అమలు చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నర్సింగ్ సిబ్బందిని నియ మించి, రాత్రి వేళల్లో తగు భద్రత కల్పించాలని, కాం ట్రాక్ట్ నర్సింగ్ ఉద్యోగులకు రూ.5 లక్షల భీమా సదుపాయం కల్పించాలనే తదితర సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారు. కావున కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుల సమ స్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా దేవి శరన్నవారాత్రులు ప్రారంభం



కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలంలోని పలు గ్రామాలలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా నల్లమోతు వారి పాలెం రామాలయంలో అమ్మవారికి మాడా సత్యనారాయణ, గరిగంటి శ్రీనివాస రావు, దొంకేన వెంకటేశ్వర్లు దంపతులు సామూహిక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాడా శ్రీనివాసరావు, పి.సుబ్బయ్య, పి.రాజశేఖర్,ఎస్ శేషయ్య తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## పరిమితికి నుంచి ఆటోలో ఎక్కిస్తే కఠిన చర్యలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్లూరు గ్రామ శివారులో స్థానిక ఎస్సై ఎస్.మల్లిఖార్జున రావు వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనదారులతో మాట్లాడుతూ ప్రతి వివాహనదారుడు వాహన పత్రాలు లేకపోతే కేసు నమోదు చేస్తామని చెప్పారు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని తెలిపారు. అలాగే పరిమితికి మించి ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులను ఆటోలో నుంచి దించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. పరిమితికి మించి ఆటోలో ఎక్కిస్తే కేసు నమోదు చేస్తానని ఆటో డ్రైవర్‌కి తెలిపారు. స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శివశంకర్‌కి అన్నా నివాళి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మోడంపల్లి గ్రామానికి చెందిన గడ్డం శివశంకర్ హార్ట్ స్ట్రోక్‌తో మరణించడంతో విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు అన్నా రాంబాబు గడ్డం శివశంకర్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## చెంచమ్మకి నివాళి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం మండలం కొండేపల్లి గ్రామంలో మాజీ శాసనసభ్యులు కె.పి.కొండా రెడ్డి మాతృమూర్తి చెంచమ్మ(98) మరణించడంతో విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు చెంచమ్మ పార్థివదేహానికి పూలమాల వేసినివాళులర్పించారు. కె.పి.కొండా రెడ్డితో కుటుంబ సభ్యులతో మాట్లాడి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



## రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**మొదటి పేజీ తరువాయి** ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి సీఎం చంద్రబాబు కాలువలు ఆధునికరణ, డ్రైనేజీ మరమ్మత్తులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయల వ్యయంతో సిసి రోడ్లు, డ్రెయిన్లు నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే పలుచోట్ల కొమ్మమూరు కాలువలోని గుర్రపు డెక్క, తూటి కాడ తొలగించామన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న కాలువ గట్లకు సైతం మరమత్తులు చేశామని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. రైతాంగానికి సాగునీరు అందించేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. చివరి ఆయకట్టు భూములకు సైతం నీరు అందిస్తామన్నారు. అన్నదాతలకు ఎరువులు కొరత లేకుండా అందజేశామన్నారు. రైతాంగానికి ఏ ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు. రైతాంగానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.

### పలు కుటుంబాలకు పరామర్శ

చిన్నగంజాం మండలంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరామర్శించారు.ఆయా కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆవులదొడ్డి గొల్లపాలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్లమూడి వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కోడూరివారి పాలెం, కాటంవారిపాలెంలకు చెందిన పలు కుటుంబాలను ఎమ్మెల్యే ఏలూరి పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.






## రైతన్నకు అండగా ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి** కలెక్టర్ వెంట ఆర్.డి.ఓ. సుబ్బారెడ్డి, తహశీల్దార్ మధుసూదన్, ఇతర అధికారులు ఉన్నారు.

### నక్కలరాణిమ్మకాలనీ సందర్శన

ఒంగోలు నగర శివారులోని కొప్పోలు రోడ్డులో ఉన్న నక్కల రాణిమ్మ కాలనీని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా గురువారం సందర్శించారు. ఇటీవల జిల్లాలో జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాతోట్ హుస్సేన్ పర్యటించిన సందర్భంగా తమ ఇళ్ల సమస్యను పరిష్కరించాలని స్థానిక గిరిజనులు ఆయనను కోరిన నేపథ్యంలో కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె వెంట ఆర్.డి.ఓ. సుబ్బారెడ్డి, హౌసింగ్ పి.డి. పి.ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఒంగోలు తహశీల్దార్ వాసు, కొత్తపట్నం తహశీల్దార్ మధుసూదన్, ఇతర అధికారులు ఉన్నారు.

## లైసెన్సు ఉన్న డీలర్లు వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి



బల్లికురవ, మేజర్ న్యూస్: రబీలో రైతులు వరి, మొక్క జొన్న సాగుచేయడానికి సిద్ధమవుతున్నందున విత్తనాలు లైసెన్స్ వున్న డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలని వ్యవసాయాధికారి కుమారి తెలిపారు. గురువారం మండలంలోని నక్కబొక్కలపాడు, మల్లాయపాలెం గ్రామాల్లో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. పశు సంవర్ధక శాఖ సహాయకులు వారి పశు భీమా, సీజనల్ వ్యాధులకు టీకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సిబ్బంది, ఎఇఓ వంశీ, వ్యవసాయ సహాయకులు లక్ష్మణ్, సుభాని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వాహనాలు నడపరాదు: ఎస్సై



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండలంలోని కనిగిరి టూ వేములపాడు రోడ్డులో గురువారం వాహనదారులను ఎస్సై కె.మాధవ రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పానీయాలు సేవించి వాహనం నడపడం వలన ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని మన వలన ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించి హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## బాలాత్రిపురసుందరి దేవిగా పెద్దమ్మతల్లి



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం, వి.ఆర్.నగర్ నందు వెలసిన శ్రీరాచూరి పెద్దమ్మతల్లి దేవస్థానంలో దసరా ఉత్సవాల సందర్భంగా గురువారం అమ్మవారిని బాలా త్రిపురసుందరీదేవిగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి అనంతరం హెూమ పూజలు నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మద్దిపాడులో గురువారం దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో అలంకరించారు. నవరాత్రి ఉత్సవాలలో మొదటి రోజైన గురువారం అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మద్దిపాడులోని గంగా పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు నార్నిపాటి పార్వతీశం సహా అర్చకుల గంగాధరంతో కలిసి వేదమంత్రాలతో అమ్మవారి పూజలు జరిపారు. ముందుగా అమ్మవారిని ప్రత్యేక బాలత్రిపుర సుందరీ దేవి రూపంలో అలంకరించి మొదటిరోజు ప్రత్యేకతను భక్తులకు వివరించారు.

## రాయల్ మెరైన్ ఇంప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ దశాబ్ద వార్షికోత్సవంలో ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: వండ్లంలంలోని కామూరంవారిపాలెం గ్రామంలో బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాయల్ మెరైన్ ఇంప్లెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ దశాబ్ద వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ మురళీకృష్ణ, మాజీ ఎంపీ మోపిదేవి వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే అన్నం సతీష్, ఎస్బిఐ డీజీఎం, మాజీ ఎమ్మెల్యే అనంత వర్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక విద్య సమాజానికి మేలు: ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: శ్రీ ప్రియదర్శిని విద్యోదయ స్కూల్ స్టూడెంట్స్ అందరూ కలిసి సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.1,00,116లను గురువారం చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారులు ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. విద్యార్థుల్లో ఇలాంటి ఉదాత్తమైన విలువలను పెంపొందించడం పట్ల స్కూలు యాజమాన్యాన్ని అభినందిస్తున్నానని అన్నారు. వారిని బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దండని అన్నారు. తోటివారి పట్ల శ్రద్ధ చూపాలంటూ వారికి ప్రాథమిక విద్య దశలోనే బోధించడం సమాజానికి మేలు చేసినట్టవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్, స్కూల్ సిబ్బంది, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## దాసళ్ళపల్లిలో ఉపాధి గ్రామ సభ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసళ్లపల్లి ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఉపాధి గ్రామసభ సర్పంచ్ ఎల్లావుల రాజమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ అధికారులు పాల్గొని మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి సంబంధించి ఉపాధి పనులను గుర్తించటం జరిగింది. ఉపాధి పనులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గట్లా కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కుందూరు తిరుపతిరెడ్డి, కుందూరు శ్రీనివాసరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ గూడూరి చిన్నయ్య, యల్లవుల రవణయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని కాపాడుదాం: రవిశంకర్

**మొదటి పేజీ తరువాయి** ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి, ఆకుపాటి ఉష, మాదాసు సాయి నాయుడు, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి సుంకర కళ్యాణి, తన్నీరు ఉష, 3వ డివిజన్ అధ్యక్షురాలు షేక్ ముంతాజ్, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 8వ డివిజన్ అధ్యక్షురాలు అనిత, 14వ డివిజన్ అధ్యక్షులు మోహన్, 38వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ, జనసేన నాయకులు వాసు కాసాని, సుబ్బారావు, సుబ్రహ్మణ్యం, కోట మనోహర్, సాయి కృష్ణ,నరేష్ చెన్ను, వీర మహిళ వై. అనూష తదితరులు పాల్గొన్నారు.



# కనకదుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## - రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్



రేపల్లే , మేజర్‌న్యూస్: దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ రాష్ట్ర ప్రజలందరికీ దేవీ నవరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్ల వేళలా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో పాడిపంటలతో ఆనందకరంగా ఉండాలని ఆ దుర్గామాత ఆశీస్సులు రాష్ట్ర ప్రజలు అందరిపై ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

# కనిగిరి ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి సహకరించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన కనిగిరి ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి సహకరించాలని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. గురువారం వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను సచివాలయంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని కలిశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో మదర్ కేర్ యూనిట్ లెవల్ 1ను ప్రారంభోత్సవానికి హాజరు కావాలని కోరారు. అలాగే మదర్ కేర్ యూనిట్ లెవల్ 1 గురుంచి



మొబైల్‌లో మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఉన్నారు.

# నీటికోసం కొత్తకోట పంచాయతీ రైతుల ఆవేదన

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తకోట గ్రామపంచాయతీలో గ్రామసభ జరిగింది. వెలుగొండ ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగజ్యోతి ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామ సభలో కొత్తకోట పంచాయతీ రైతులు తాగు, సాగు నీటికోసం పడుతున్న ఇబ్బందులను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వంలో వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా ఈ ప్రాంతాల గుండా కాలువ ద్వారా కడప వరకు జలాలు పంపించే విధంగా ఏర్పాటు చేసి సర్వేలు నిర్వహించింది. దీని ద్వారా ప్రాంతాల గుండా నీటిని తీసుకెళ్తూ ఎటువంటి ఆయకట్టు లేకుండా, చెరువులకు నీరు పంపే ఏర్పాటు లేకుండా కేవలం ఓపెన్ కాలువ ద్వారా కడప జిల్లాకు మేలు జరిగే విధంగా నీటిని పంపడం కోసం ప్రయత్నించడం ఎంత మాత్రం కరెక్ట్ కాదని వాపోయారు. ఈ ప్రాంత రైతాంగానికి మేలు జరిగే విధంగా ఓ ప్రతిపాదనను గిద్దలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మార్తల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కొత్త కోట పంచాయతీ రైతాంగం వెలుగొండ ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కి అర్జీ ద్వారా ప్రకాశం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందించారు. గిద్దలూరు ఏసీ గోడౌన్ల వరకు వచ్చిన వెలుగొండ ప్రాజెక్ట్ పైప్ లైన్ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ముందుగా గుండ్లమోటు ప్రాజెక్ట్ కు నీటిని పంపి, గుండ్లమోటు ప్రాజెక్ట్ నుండి



కాలువను ఏర్పాటు చేస్తే గిద్దలూరు నుండి ఆదిమూర్తి పల్లె పంచాయతీ వరకు ప్రతీ చెరువును నింపేలా ఆయకట్టలు నిర్మిస్తే కంచిపల్లె, దిగువమెట్ట, కృష్ణంశెట్టి పల్లె, ముండ్లపాడు, కొత్త కోట, ఓబులాపురం, సంజీవరాయుని పేట, గడికోట, ఉయ్యాలవాడ, ఆదిమూర్తి పల్లె పంచాయతీల పరిధిలో ఉండే ప్రతీ గ్రామానికి సాగునీరు, త్రాగునీరు సమస్య ఉండదని, అలాగే గిద్దలూరు మున్సిపాలిటీ కి కూడా నీటి ఎద్దడీ ఉండదని, గిద్దలూరు నుండి ఆదిమూర్తి పల్లె వరకు సస్యశ్యామలమవుతుందని మార్తాల సుబ్బారెడ్డి, కొత్తకోట పంచాయతీ రైతాంగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కి వినతి పత్రం ద్వారా తెలిపారు.అలాగే ఈ ప్రతిపాదన వలన దాదాపు 10 గ్రామ పంచాయతీల రైతులు మద్దతు తెలుపుతున్నట్లు గిద్దలూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి తెలిపారు.

# అమ్మవారికి డీఎస్పీ శివరామయ్య దంపతులు పూజలు

దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శిలో పలు దేవాలయంలో దసరా నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు దర్శి మండలంలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం శ్రీ దద్దాలమ్మదేవి అమ్మవారి దేవస్థానంలో వరంగల్ డిఎస్‌పి జూపల్లి శివరామయ్య ధర్మపత్ని ఈశ్వరమ్మ దంపతులు పూజాలు నిర్వహించారు. శ్రీ దద్దాలమ్మ దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని తమ భక్తీని చాటుకున్నారు. వేదపండితులు దద్దాలమ్మ దేవి అమ్మవారికి పూజా కార్యక్రమం జరిపి శివరామయ్య దంపతులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. పూజా కార్యక్రమం భాజా భజంత్రీలతో మధ్యజరిగింది. అలాగే పోలేరమ్మ దేవాలయంలో పూజా కార్యక్రమంను అండే నరసి



ంహారావు దంపతులు ప్రారంభించారు. అనంతరం దద్దాలమ్మ దేవి దేవస్థానంలో శివరామయ్య దంపతులు వచ్చిన భక్తులకు అన్న వితరణ చేశారు. దసరా సందర్భంగా దేవాలయం వివిధ రకల పూలతో శోభాయమానంగా అలకరించారు. దేవాలయాలు విద్యుత్ దీపాలతో అలకరించారు.





# సీఐ, ఎస్ఐలకు అరుణ్ దీప్ అభినందనలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పి.సుబ్బారావును, సబ్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సైదు బాబును అంబేద్కర్ పరినిర్వాణ్ భూమి సమ్మాన్ కార్యక్రమ్ కమిటి రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ దీప్ గురువారం కార్యాలయంలో కలిసి బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. సిఐని, ఎస్ఐని కలిసిన వారిలో ఆ సంఘం నాయకులు శాంత కుమార్, దినేష్‌లు ఉన్నారు.

# వరద బాధితులకు పరిహారం అందించే బాధ్యత అధికారులదే: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: వరద విపత్తులో నష్టపోయిన వారందరికీ పరిహారం అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పరిహారం పంపిణీపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో గురువారం ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. సాంకేతిక కారణాల ద్వారా పరిహారం అందలేకపోయినా అర్హులైన వారందరి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ చెప్పారు. గృహాలు దెబ్బతిన్న వారికి పరిహారం రావాలన్నారు. దెబ్బతిన్న వాహనాలకు బీమా వచ్చేలా చూడాలన్నారు. అలాగే నష్టపోయిన వ్యవసాయ, ఉద్యాన పంటలకు బీమా వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రుణాల షెడ్యూల్ చేయడానికి బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఏల్ డి ఎంకు సూచించారు. 815 వాహనాలు దెబ్బతినగా బీమా కంపెనీలతో మాట్లాడి అవసరమైతే సదరు కంపెనీలతో సమావేశమై పరిహారం వచ్చేలా చూడాలన్నారు. ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆధార్ కార్డులు అనుసంధానం గాకపోవడంతో రూ.18 లక్షల పరిహారం అర్హులైన వారికి చేరలేదన్నారు. అలాగే దెబ్బతిన్న 13 వాహనాలకు, గేదెల షెడ్లులకు నగదు రాలేదన్నారు. వివిధ కారణాలతో 203 మందికి పరిహారం నిలిచిపోవడంపై ఆరా తీశారు. తక్షణమే వారి ఇళ్లకు వెళ్లి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి సమస్యను పరిష్కరించాలన్నారు. సచివాలయాల వారిగా పరివేక్షణ జరగాలన్నారు. పరిశీలన, పర్యవేక్షణ బాధ్యత ఇన్చార్జి ఆర్డిఓ దేనన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నందున అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పరిశీలన, విచారణ తదుపరి సేకరించిన వివరాల నివేదికను రాజధానికి పంపాలని జేసీ కి సూచించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆయా శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉమెన్ రైట్స్ ప్రోటెక్షన్ ఆన్ న్యూ క్రిమినల్ లాపై అవగాహన

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో 'ఉమెన్ రైట్స్, ప్రొటెక్షన్ ఆన్ న్యూ క్రిమినల్ లా' అనే అంశంపై కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్, ఐసిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పోలీస్ ట్రైనింగ్ కాలేజి డిప్యూటీ ఎస్పీ పి.జ్యోతి పాల్గొని మాట్లాడుతూ భారత ప్రభుత్వం మహిళలకు అనేక హక్కులను కల్పించారు. లింగ సమానత్వం, సమాన వాటా, గౌరవంగా, మర్యాదగా జీవించే హక్కు కార్యాలయంలో వేధింపుల నుంచి రక్షణ తదితర హక్కులు ఉన్నాయని వీటి అన్నింటిని ప్రతి ఒక్క మహిళ తెలుసుకొని ఎటువంటి ప్రలోభాలకు భయపడకుండా వాటిని ఎదుర్కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్



డా.మద్దిశెట్టి శ్రీధర్, ఏఓ రమణ, అడ్మిషన్ డైరెక్టర్ డా.వీరాంజనేయులు, డీన్ అకడమిక్ సివి సుబ్బారావు, డా.చైతన్య, ఎన్.వైష్ణవి, కళాశాల మహిళ సిబ్బంది, పాలిటెక్నిక్ మహిళా సిబ్బంది, విద్యార్థులు, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రులు ప్రారంభం

దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని శ్రీ వీరబ్రేహ్మంద్రస్వామి స్వామి ఆలయంలో దేవి శరణనవరాత్రులు గురువారం ఘనంగా ప్రారంభిం చారు. నవరాత్రులు తొమ్మిది రోజులు అమ్మవారు తొమ్మిది అవతారాల్లో భక్తులకు దర్శనమిస్తారు. మొదటి రోజు బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త భైరవనందా స్వామి ఆధ్వర్యంలో పూజారి మణిబాబుశర్మ అమ్మవా రికి పంచామృత అభిషేకం, అష్టోత్తర శతనామావళి, ధూపదీప నైవేద్యాలు, కుంకుమార్చన మొదలగు ప్రత్యే క పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు భైరవనందా స్వామి తీర్థప్రసాదలను అందించారు. మండలంలోని ఆరవల్లిపాడులో గ్రామంలో వెలిసియున్న శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ తారకేశ్వర స్వామి దేవస్థానంలో శరన్న వరాత్రి సందర్భంగా మొదటిరోజు అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుం



దరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. పూజారి రెంటచింతల సురేష్ కుమార్ అమ్మవారికి సహ స్రనామావళి, కుంకుమార్చన, పంచామృత అభిషేకాలు, అర్చనలు చేశారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# శ్రీగిరి నిలయుని శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలకు కలశ స్థాపన

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు గురువారం సాయంత్రం కలశ స్థాపనతో శాస్త్రోక్తంగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణా రావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మి కుమారి, వేద పండితులు , ఆలయ అర్చకులు, భక్తులు కార్య క్రమంలో పాల్గొన్నారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శరన్నవ రాత్రి బ్రహ్మోత్సవాల ప్రత్యేక కార్యక్రమాల కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఆలయ అర్చకులను శ్రీగిరి ఆలయ నిర్వాహకులు నూత్న వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ



రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణా రావు మాట్లాడుతూ శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శరన్నవ రాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతి రోజూ శ్రీవారికి పూజలు అభిషేకాలు జరుగుతాయని పేర్కొన్నారు. భక్తులు శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలలో పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి కృప కు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

## కలెక్టర్ మురళిని సన్మానించిన ఇనగలూరి మాల్యాద్రి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నవీకరణ ఓటర్ లిస్ట్ సమరి రివిజన్ రెగ్యులర్ కార్యక్రమంలో ఆల్ పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ జే. వెంకట మురళిని వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఇనగలూరి మాల్యాద్రి మర్యాదపూర్వకంగా అభినందిస్తూ దృశ్యాలువా పూల మొక్కను బహుకరి ంచారు. డిఆర్ఓ సత్తిబాబు, రాజకీయ పార్టీలా ప్రతినిధులు బిజెపి. కొత్ర వెంకట రామకృష్ణ, టిడిపి .ఎస్ రామాంజనేయరెడ్డి, బీఎస్పీ కాగిత కోటేశ్వరావు, ఆమ్ ఆద్మీ .అట్లా బాలాజీ రెడ్డి, కాంగ్రెస్. రవి బీఎస్పీ రాజారావు ఉన్నారు.

## గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి: జేసీ



బాపట్ల, మేజర్‌న్యూస్: చిన్న, మధ్య, సూక్ష్మ తరహా పరిశ్రమల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యతనిస్తూ రుణాలు మంజూరు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. బ్యాంకర్ల త్రైమాసిక సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని పిజిఆర్ఎస్ మందిరంలో జరిగింది.స్వయం ఉపాధి కొరకు అధిక రుణాలను మంజూరు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సూచించారు. ప్రకృతి వైపరీత్యాల ప్రభావిత మండలాల్లో రుణాల రీ షెడ్యూల్ చేయాలన్నారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థల్లో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేలా లబ్ధిదారులను సమీకరించాలన్నారు. బ్యాంకులు, అనుబంధ శాఖల పరస్పర అవగాహనతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు. ప్రజలకు, రైతులకు మేలు జరిగేలా చూడాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఎల్ డి ఎం శివకృష్ణ, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## గొట్టిముక్కల పూజితకు గోల్డ్ మెడల్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: విట్ ( VIT) అమరావతి యూనివర్సిటీలో నాలుగో సంవత్సరం చదువుతున్న గొట్టిముక్కల పూజిత (బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం గణపవరం గ్రామం) గోల్డ్ మెడల్స్ సాధించి విట్ అమరావతిలో క్యాంపస్ టాపర్ గా నిలిచి అమెరికా దేశంలో వెల్స్ ఫ్యార్గో లో ప్లేస్మెంట్ సాధించి నందుకు కమ్మ జనసేన సమితి కళ్యాణ మండపంలో గురువారం బాపట్ల జిల్లా కాకతీయ సేవా సమాఖ్య తరపున పూజితకు ఘన సన్మానం జరిగింది. పూజిత ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ సేవా సమాఖ్య అధ్యక్షులు ఆచంట రమేష్ బాబు, గౌరవ అధ్యక్షులు మానం విజేత, ఉపాధ్యక్షులు.జి. యజ్ఞ నారాయణ, ప్రధాన కార్యదర్శి పువ్వాడ దుర్గాప్రసాద్, కార్యదర్శి మద్దిన ప్రసన్నాంజనేయులు, కోశాధికారి ఎన్. గణేష్, నిర్వాహక సభ్యులు : కె శ్రీకాంత్, ఇనుగంటి శ్రీనివాసరావు, కూచిపూడి శ్రీరాములు, మానం రామ్మోహన్రావు, కారుమంచి వెంకట నాగార్జున, అప్ప స్వామి మహేంద్ర, ఏలూరి హరిబాబు, నల్లమోతు సుబ్బారావు, ఎన్ వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉభయ దేవాలయాలను దర్శించుకున్న ఎరిక్షన్ బాబు





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: భారతదేశంలోనే అత్యంత మహిమాన్విత శక్తివంతమైన దేవాలయం లో స్వయంభుగా వెలసిన శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి దసరా శరన్నవరాత్ర మహోత్సవాలను ఎర్రగొండపాలెం నియోజకవర్గ అధికార పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గురువారం మేళ తాళాల మధ్య వేద పండితుల మంత్రోచ్ఛరణలతో మేళ తాళాల మధ్య వైభవంగా పూజలు నిర్వహించారు. రాజుపాలెం. దసరా పండుగ సందర్భంగా గురువారం దేవి శరన్నవరాత్రుల ప్రారంభోత్సవాలు అఖండ దీపారాధనతో గురువారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి, దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు ఆలయ ప్రధాన అర్చకులు విశ్వం నారాయణ శర్మ ప్రసాద్ స్వామిలు ఆలయ సాంప్రదాయాలతో ప్రారంభించారు. మొదట శ్రీ త్రిపురాంబికా సమేత త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయంలో మొట్టమొదటిసారిగా శ్రీ పార్వతీ అమ్మవారికి కూడా అఖండ దీపారాధనను ఆలయ ప్రధాన అర్చకులు దేవస్థానం ఈవో చెన్నకేశవరెడ్డి, ఎరిక్షన్ బాబు పాలకమండలి చైర్మన్ సుబ్బారావులు అఖండ దీపారాధనను వెలిగించారు. అనంతరం దేవస్థానం వారు ఆలయ మర్యాదలతో తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించి దేవస్థానం శేష వస్త్రాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మండల పార్టీ మాజీ అధ్యక్షులు మోటకట్ల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మేకల వలరాజు యాదవ్ మాజీ అధ్యక్షులు డి.చలమయ్య, ఆళ్ల నాసరరెడ్డి సీతారామయ్య, ఎర్రగొండపాలెం నాయ కులు వేగినాటి శ్రీనివాస్, కాకర్ల కోటయ్య పాల్గొన్నారు.

# భైరవకోనలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక క్షేత్రమైన భైరవకోనలో విజయదశమి పండుగ సందర్భంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఉదయం అమ్మవారికి స్వామివార్లను పంచామృత అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం త్రిముఖ దుర్గాంబ అమ్మవారిని బాలాత్రిపురసుందరీ దేవిగా అలంకరణ చేసి దేవస్థానం నూతన కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి సమక్షంలో దేవస్థానం అర్చకులు కె.వెంకటనరసయ్య, పి.రామ్మూర్తి అధ్వర్యంలో అర్చకబృందం మహాగణపతి వివిధ హోమ పూజ లు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఇఓలు నర్రా నారాయణరెడ్డి, డి.వంశీకృష్ణారెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త యం.శ్యామసుందరరాజు దంపతులు, తిరుపతిరాజు దంపతులు పలువురు భక్తులు పాల్గొని పూజలుచేసి మహానైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దసరా సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఇఓ వంశీకృష్ణారెడ్డి, యం.శ్యామసుందరరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, పలువురు భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగను సన్మానించిన షాలెం రాజు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను, గ్రేస్ ఫౌండేషన్ అధినేత,తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ ఖైతేపల్లి షాలెం రాజు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు.ఎస్సీ వర్గీకరణలో అలుపెరగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగను,నేడు ఆయన నివాసంలో కలిసి ఆయనను సత్కరించటం సంతోషంగా ఉందని సాలెం రాజు అన్నారు.సమాజ సేవలో మీరు చేస్తున్న కృషి అభినందనీయమని మందకృష్ణ మాదిగ షాలెంరాజును అభినందించారు.

# పురవీధుల్లో కన్యక పరమేశ్వరి నగరోత్సవం



చీరాల, మేజర్‌న్యూస్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం చీరాల సంత బజారులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులు పురవీ ధుల్లో అమ్మవారికి 108 కలశాలతో నగరోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహ కులు మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు దసరా నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోడీతోనే దేశం సుభిక్షం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అపిసెట్టి ఉదయ్ శంకర్ అను నేను పార్టీ మారుతు న్నానని కొంత మంది వ్యక్తు లు చేస్తున్న ప్రచారం కరెక్ట్ కాదు, నేను నా వ్యాపారం, మిత్రులను అందరినీ వదు లు కొని తిరుపతి నుండి గిద్ద లూరు రావడానికి ముఖ్య కారణం మోడీ పరిపా లన, అభివృద్ధి నన్ను ఎంత గానో నచ్చి భారతీయ జనతా పార్టీలో చేరి గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్య క్షులుగా నియ మి తులు కావడం, పార్టీ నాకు ఇచ్చిన భాధ్యత పూర్వ జన్మ సుకృతంగా భావిస్తు న్నాను. అంతే కాకుండా మా జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి, జోనల్ ఇం ఛార్జి సన్న రెడ్డి దయాకర్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి రవి శంకర్ ప్రోత్సాహం నాకు ఎంతో దోహదం చేస్తున్నాయన్నారు.

## పిడుగుపాటుకు విద్యార్థిని మృతి



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని పాత చీరాల గ్రామంలో గురువారం ఉదయం పిడుగు పడి బిటెక్ విద్యార్థి మృతి చెందింది. బాపట్లలోని నరాల శెట్టిపాలెంకు చెందిన నూతక్కి తులసి బాపట్ల ఎన్టీఆర్ ఫుడ్ టెక్నాలజీ లో బీటెక్ రెండో సంవత్సరం చదువు తుంది. దసరా సెలవులు నిమిత్తం చీరాల మండలం లోని పాత చీరాలలో వాళ్ళ అమ్మమ్మ సరోజినీ ఇంటికి రెండు రోజుల క్రితం వచ్చింది. గురువారం తెల్లవారుజామున మేడపైకి ఎక్కి బంధువులతో ఫోన్ మాట్లాడుతుండగా భారీ ఉరు ములు మెరుపులు సంభవించాయి. దీంతో పిడు గుపాటుకు గురై తులసి మేడపై కుప్పకూలి పడిపోయింది. పిడుగు ప్రభావానికి ఇంటి స్లాబ్ కూడా దెబ్బతి న్నాయి. అనం తరం ఘటనా స్థలానికి పోలీసు లు చేరుకొని విచారణ చేపట్టి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుమార్తె పిడుగు పాటుకు గురికావడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

# విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం



చీరాల, మేజర్‌న్యూస్: లెట్స్ హెల్ప్ చీరాల ఆధ్వర్యంలో దాతలు సహకారంతో సెంటెన్స్ కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థి పోతురాజుకు రూ.30 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి కనపర్తి కిరణ్ కుమార్ చేతుల మీదగా విద్యార్థికి నగదు సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎస్ఈ ఫైనల్ ఇయర్ చదువుతున్న పోతురాజు అనే విద్యార్థి ఇటీవల తన తండ్రి చనిపోవడంతో చదువు ఆపేసి కుటుంబ పోషణ నిమిత్తం కూలిపనికి వెళ్లడం జరిగిందన్నారు. అయితే చదువులో ముందుండే విద్యార్థి పోతురాజు చదవను అర్ధాంతరంగా ఆపడం గుర్తించి లెట్స్ హెల్ప్ సంస్థ ద్వారా పోతురాజు పడుతున్న ఇబ్బందులను ముందు కు తీసుకురావటం జరిగిందన్నారు. దాత ఎస్బిఐ మేనేజర్ చింతలపూడి కరుణాకర్ స్పందించి రూ.10 వేలు అదేవిధంగా సెంటెన్స్ కళాశాలలో సిఎస్ ఈ విద్యార్థులందరు కలసి 20 వేలు సాయం అందచేశారన్నారు. మొత్తంగా 30 ఏళ్ల సాయం విద్యార్థి పోతురాజు చదివి నిమిత్తం కళాశాలలో అందజేయడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హర్షిణి, సువర్ణ, విద్యార్థులు దినేష్, మాధవి, లక్ష్మీ ప్రియ, సుగుణ, సాత్విక తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా అజయ్ బాబు నియామకం



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండల నూతన ఎస్సైగా వేజెండ్ల. అజయ్ బాబును నియమిస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. అజయ్ బాబు గతంలో వేటపాలెం, వి.పాలెం, నాగులుప్పలపాడు, ఇం కొల్లు మండలాల ఎస్సైగా విధులు నిర్వహించారు.

## వృత్తివిద్య కోర్సులతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవ రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తంగతి విద్యార్థులు పీఎం శ్రీ స్కూల్స్‌లోని వృత్తివిద్య కోర్సు లో భాగంగా దసరా సెలవుల్లోని 10 రోజులు ఇంటర్నెట్ షిప్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది ఈ ప్రోగ్రాం లో బ్యాంకింగ్ ట్రేడ్ లో చెందిన 30 మంది విద్యార్థులు అదేవిధంగా హెల్త్ కేర్ ట్రేడ్‌కి సంబంధించి 15 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గంగవరం లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ జాన్ పీటర్ విద్యార్థులతో బ్యాంకింగ్ రంగంలో జరిగే రోజు వారి కార్యక్రమాలు బ్యా ంకింగ్ నైపుణ్యాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా ఉపాధ్యాయులు యరగొర్ల అంజిబాబు, చలగుండ్ల డేవిడ్ పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరీ దేవిగా గంగమ్మ తల్లి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: గుంటి గంగా భవానీ అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రులు జరుగుతున్నాయి. మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు అమ్మ వారి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ పూజారి మెట్టల బాలరాజు యాదవ్, పీ.విజయ లక్ష్మి, ప్రధానార్చకులు కామేశ్వర శర్మ, ప్రకాశరావు శర్మ, అమ్మవారికి కుంకుమ, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా ఆలయ అధికారి పి.కార్తీక్ చైర్మన్ కె.గురు బ్రహ్మం అన్ని ఏర్పాట్లు చేశారు. మాజీ చైర్మన్ కటకం శెట్టి శ్రీనివాసరావు అమ్మవారికి పూజలు నిర్వహించారు.

## చింతల, బోడేనాయక్ తండాలో పొలం పిలుస్తుంది




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల, బోడేనాయక్ తండా గ్రామాలలో వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పొలం పిలుస్తోంది కార్యక్ర మాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ముందుగా గ్రామాలలో సాగు చేసిన ప్రత్తి, మిరప పంటలను క్షేత్ర సందర్శన చేసి రైతులకు పంటలపై సస్య రక్షణ చర్యలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పరిపూర్ణ, నీలా నాయక్, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ బాలు నాయక్, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో యాంత్రీకరణ పద్ధతులు తెలుసుకోవాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని లింగంగుంట్ల గ్రామం సచివాలయంలో పొలం పిలుస్తోంది ప్రోగ్రాం గురువారం ఘనంగా నిర్వహించారు. అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటరమణ మాట్లాడుతూ వ్యవసాయం అగ్రికల్చర్ వారి సాకారంతో సులభ పద్ధతిలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలని తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా రైతులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ ప్రోగ్రాంలో వైస్ ఎంపీపీ కొడమల బెంజిమెన్, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బికె రెడ్డి, బుసి రమకోటిరెడ్డీ, మాజీ సర్పంచ్ కేతీరెడ్డీ కొండారెడ్డి, బూత్ ఇన్చార్జి కెతిరెడ్డి నాగేంద్ర రెడ్డీ, ఫీల్డ్ అసిస్టెంట్ కేతిరెడ్డి వేంకటేశ్వరెడ్డీ, పంచాయతీ సెక్రటరీ భవాని, వెటర్నరీ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీలక్ష్మి, టీడీపీ నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక సరఫరా హామీని అమలు చేయాలి




మార్కాపురం, మేజర్‌న్యూస్: సిపిఎం ఆధ్వర్యంలో ఉచిత ఇసుక సరఫరా ఇచ్చిన కూటమి ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలని పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రస్తుతం ఇసుక అందని ద్రాక్ష లాగా తయారైందని, డబ్బుంటే బంగారమైనా కొనుక్కోవచ్చు గానీ, ఇసుకను కొనలేని పరిస్థితి ఏర్పడిందని ఫలితంగా భవన నిర్మాణ కార్మికులు, సంబంధిత ఉప కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడిన నేపథ్యంలో సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉచిత ఇసుక హామీ పథకాన్ని అమలు చేయాలని కోరుతూ మార్కాపురం పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని హామీ ఇచ్చి 120 రోజులైనా కూడా ఉచిత ఇసుక హామీ అమలు జరగకపోగా, 1100 రూపాయల టన్ను ఇసుక ఈరోజు 2000కు ఇసుక ధరలు పెరిగాయని, అయినా కూడా ఇసుక అందుబాటులో రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మార్కాపురం మం డల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య, సిపిఎం నాయకులు డీకేఎం రఫీ, జవాజి రాజు, జె నాగరాజు, షేక్ నన్నేసా, షేక్ కరిముల్లా, ఏనుగుల సురేష్ కుమార్, ముఠామేస్త్రిలు శివారెడ్డి, వెంకటరెడ్డి ,కాశిరెడ్డి, భవననిర్మాణ కార్మిక సంఘం నాయకుడు పిల్లి ప్రసాద్, షేక్ కరీముల్లా, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్ బ్లడ్ డొనేషన్ క్యాంపు



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం రోజున కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ మాట్లాడుతూ మన ఆపద్బంధు బ్లడ్ సెంటర్ వారిచే బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించినట్లు తెలిపారు. అలానే 200 మంది విద్యార్థినీ విద్యార్థులు బ్లడ్ డొనేట్ చేసినట్టు తెలిపారు. ఈ బ్లడ్ డొనేషన్ క్యాంపులో డాక్టర్ సాయి కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి.ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి.రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, కే.రాముడు, కే.కిషోర్ బాబు, ప్రసన్న మురళి, జే.రమణారెడ్డి, ఏ.అమృ తవల్లి, పి.మనో హర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్.రంగస్వామి, ఎన్‌వీఎస్ఎన్ అం జనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మంగళగిరిలో ఇచ్చిన విధంగా కార్మికులందరికీ నష్టపరిహారం ఇవ్వాలి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మంగళగిరిలో ఏ విధంగా చేనేత కార్మికులకు నష్టపరిహారం అందించారు అదేవిధంగా ఈ ప్రాంతంలో కూడా ఇవ్వాలని చేనేత మహాసభ గురువారం తీర్మానించింది.స్థానిక రైలుపేట సొసైటీ ఆవరణలో మహాసభ సందర్భంగా జరిగిన చేనేత శాశ్వత రక్షణ సదస్సుకు మురుగుడు సత్యనారాయణ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి మాట్లాడుతూ చేనేతను ఒక పథకం ప్రకారం నాశనం చేయడానికి ప్రభుత్వాలు పూనుకున్నాయన్నారు.చేనేతకు నిధులు కేటాయించకుండా సహకారంగా బాకీలు ఇవ్వకుండా 11 రకాల రిజర్వేషన్లు అమలు జరుపుకుండా వస్త్ర నిలవలు కొనుగోలు చేయకుండా చేనేత గురించి ముసలి కన్నీరు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు కారుస్తున్నాయని ఆమె విమర్శించారు.రాష్ట్ర బడ్జెట్ రెండు లక్షల కోట్ల లో రెండు వేల కోట్లు కేటాయిస్తే బకాయిలు తీర్చవచ్చునన్నారు.నిలవలను కొనుగోలు చేయవచ్చు నాని ఆమె పేర్కొన్నారు.చేనేత పథకాలన్నీ అమలు చేయవచ్చని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో కే శివ దుర్గారావు చేతివృత్తుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ టీ కొండయ్య ఆంధ్రప్రదేశ్ చేధి కార్మిక సంఘం జిల్లా సమితి నాయకులు జి బాలాజీ జడ్పిటిసి సభ్యులు ఉదయభాస్కరి బాలాజీ దీపాల సత్యనారాయణ బట్టు నాగమల్లేశ్వరరావు,గద్దె బాబు తదితరులు పాల్గొన్నారు.

# వి వి శ్రీనివాసమూర్తిని సన్మానించిన సీనియర్ సిటిజన్స్



బాపట్ల, మేజర్‌న్యూస్: వివి శ్రీనివాసమూర్తి జన్మదినం పురస్కరించుకొని బాపట్ల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి వీరబ్రహ్మం ఆధ్వర్యంలో పూలమాల దుశాలవాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కవిత విశారద,ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రచయిత, జ్యోతిష్య శాస్త్రవేత్త, విశ్రాంత తెలుగు పండిట్ దివి శ్రీనివాసమూర్తి కి రాష్ట్ర రచయిత సంఘాలు, ఎన్నో ధర్మ పరిషత్తులు ఆయనకు సన్మానాలు చేశారు. సుమారు 100 అవార్డులు దాకా పొంది ఉన్నారు. ఆయన గురువు జమ్ముల మడక మాధవరాయ శర్మ ద్వారా ఎన్నో పాఠాలు నేర్చుకొని కీర్తి గాంచారు. కొన్ని వందలమంది విద్యార్థినీ విద్యార్థుల ప్రశంసలు పొందారని తెలిపారు. రావూరి నరసింహ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల్లో రజని



బాపట్ల, మేజర్‌న్యూస్: ఓం శాంతి గీత సిస్టర్ ఆధ్వర్యంలో దసరా మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బంద్రెడ్డి రజని పాల్గొని ఆధ్యాత్మిక అంశాలను ప్రసంగించిన అనంతరం సంస్థ తరుపున జ్ఞాపికను అందించారు. రజని మాట్లాడుతూ ప్రతి ఇల్లాలు ఆధ్యాత్మికతతో, మానవతా దృక్పథంతో, సేవా దృక్పథంతో ఉన్నట్లు ఐతే ఆ కుటుంబమే కాకుండా సమాజం అంతా కూడా అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. బ్రహ్మ కుమారీస్ గీత సిస్టర్, మౌంటాబు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావు, రూట్ ప్రిన్సిపాల్ శర్మ పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న కార్యదర్శికి సన్మానం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం గ్రామ పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తూ బదిలీ పై వెళుతున్న షణ్ము ఖరావును గ్రామస్తులు పమిడి శ్రీనివాసరావు( చిలక) ఘనంగా సన్మానించారు. పెదగొల్ల పాలెం పంచాయతీ కి ఆయన చేసిన సేవలను, పంచాయతీ అభివృద్ధికి చేసిన కృషిని పమిడి శ్రీనివాసరావు కొని యాడారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సీఐ జయరావును కలిసిన పెరికే జయరావు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో నూతనముగా నియమితులైన ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎక్సైజ్ అధికారి ఎం.జయరావు (సీఐ)ని గిద్దలూరు పట్టణ నాయకులు(ఎస్టి) ఏరుకుల సేవా సంఘం నాయకులు గురవయ్య మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్‌టి సంఘం నాయకులు పెరిక జయరావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని దోర్నాల బస్టాండ్ నందు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, సభ్యత్వ నమోదు ఇంచార్జ్ వెంకట ప్రవీణ్ ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు హాజరై పలువురుతో సభ్యత్వాలు చేపించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి పలువురు సభ్యత్వం తీసుకోవడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బీసీ ప్రధానకార్యదర్శిగా వరప్రసాద్ నియామకం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ బీసీ వ్యవస్థ అధ్యక్షుడు బిసి రవణ ప్రకాశం జిల్లా బీసీ ప్రధాన కార్యదర్శిగా డి.వరప్రసాద్ నియమించడం జరిగినది. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ నమ్మకముతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి సమితి బలోపితానికి కృషి చేస్తానని తెలిపారు.

## బాల త్రిపుర సుందరి దేవిగా వల్లూరమ్మ



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామంలో వేంచేసి యున్న వల్లూరమ్మ దేవస్థానం నందు బుధవారం దసరా శరన్నవ రాత్రుల ఉత్సవాలలో భాగంగా వల్లూరమ్మ తల్లి బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి కృపకు పాత్రులైనట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి బి.రమేష్ బాబు తెలిపారు.

# విద్యుత్‌శాఖపై ఎంపీపీ ఆగ్రహం

**తీర్మానాల్లేకుండా అధికారులు ప్రతిపాదనలు తయారు చేయవద్దు:ఎంపీపీ**




చీమకుర్తి, మేజర్‌న్యూస్ : విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ పంచాయతీ సర్పంచులకు గౌరవం ఇవ్వాలని, పంచాయతీ సర్పంచులకు గ్రామాలలో చేపడుతున్న పనుల విషయాలపై సర్పంచులకు ఎందుకు చెప్పడం లేదని, తొర్రగుడిపాడులో కరెంటు స్తంభాలు ఇస్తే తనకు ఎందుకు చెప్పలేదు అంటూ చెప్పాల్సిన పని లేదా అంటూ ఎంపీపీ విద్యుత్ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పంచాయతీ సర్పంచ్ ల నుంచి వచ్చిన తీర్మానాలకే అధికారులందరూ ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధిచేయాలని ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు కోరారు. పంచాయతీరాజ్‌శాఖ ఇంజనీర్ వీరాంజనేయులు మాట్లాడుతూ చినరావిపాడు ఆర్ అండ్ బి నుంచి ఎస్సీ కాలనీ వరకు తారు రోడ్డుకు మండల పరిషత్ నిధులు 79 లక్షలతో మరియు డిఎంఎఫ్ (డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ) 15 లక్షల రూపాయలతో కె.వి పాలెం ఆర్ అండ్ బి నుంచి ధ్యాన కేంద్రం వరకు రోడ్డు పూర్తయినట్లు తెలిపారు. మంచికలపాడు పులికొండ సచివాలయ భవన్ నిర్మాణాలు వివిధ దశలో ఉన్నాయని, నిప్పట్లపాడు సచివాలయం భవన నిర్మాణం కోర్టులో పెండింగ్ ఉందన్నారు. విద్యుత్ శాఖ ఇంజనీర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గృహాలకు 24 గంటలు కరెంటు ఇస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో 24 గంటలు కరెంటు కోసం రూ.15.45 కోట్లతో వివిధ దశలలో పనులు జరుగుతున్నాయని, రూ.3.75కోట్లతో బూదవాడలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణము పూర్తయింది అన్నారు. నిప్పట్లపాడు ఎంపీటీసీ సిహెచ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ అయ్యప్పరాజు పాలెం లోని స్మశానం హద్దులు సర్వే చేసి సరైన దారి ఏర్పాటు గురించి, జగనన్న లేఔట్ హద్దులు, ట్యాంకులు నిరంతర నీటి సరఫరా పర్యవేక్షణ మరియు ట్యాంక్ క్లీనింగ్ గురించి ప్రశ్నించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారుల ప్రగతి నివేదికలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం బదిలీలపై వెళుతున్న అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, ఎంపీడీవో రాఘవేంద్ర, తహసిల్దార్ బ్రహ్మయ్య, వైస్ ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాన్ని అందజేసిన ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: గుడ్లూరు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ 8.06.2023న అనారోగ్యంతో మరణించిన కీర్తిశేషులు యం.నారాయణ రావు కుమారుడు అనిల్ కుమార్‌కి కారుణ్య నియామకం క్రింద జిల్లా పోలీసు ట్రైనింగ్ కాలేజీలో టైపిస్ట్‌గా ఉద్యోగం కల్పిస్తూ నియామకపత్రాన్ని గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఏఆర్ దామోదర్ అందచేసినారు. మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి ఎస్పీ తెలుసుకున్నారు. హెడ్ కానిస్టేబుల్‌గా సుదీర్ఘ కాలంగా అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించడం బాధాకరమని, వారికి ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను కలవవచ్చునని, పోలీసు శాఖ వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ ఏవో సులోచన, డిపిఓఏ సూపరింటెండెంట్ శైలజ పాల్గొన్నారు.

## 9న చీమకుర్తిలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: దసరా పండుగను పురస్కరించుకొని చీమకుర్తి ఈగల్ టీమ్ మరియు పియిటిలా ఆధ్వర్యంలో ఈ నెల 9 వ తేది నుండి 12 వరకు చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు చీమకుర్తి పీఈటిలు రామిరెడ్డి, రాఘవరెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ కబడ్డీ పోటీలను ఈ నెల 9న బుధవారం సాయంత్రం 6 గంటలకు స్థానికులు బాపతు శ్రీనివాస్ రెడ్డి షేక్ ఖాజా మొహిద్దీన్ రావూరి వెంకటప్పయ్యలు కబడ్డీ పోటీలను ప్రారంభిస్తారని పిఈటి రామిరెడ్డి తెలిపారు. వివరాలకు 8790586898, 8106856190, 9703129690.నంబర్లను సంప్రదించవచ్చును



## ఎంపీటీసీ 'అంజిరెడ్డి'కి ఎంపీపీ ఘన నివాళులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చంద్రపాడు ఎంపీటీసీ వాకా అంజిరెడ్డి మృతి చెందారు. గురువారం జరిగిన చీమకుర్తి మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ వాక అంజిరెడ్డి చిత్రపటానికి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల పార్టీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మారిటైంబోర్డు చైర్మన్ సత్యను మర్యాదపూర్వకంగా కలిసిన దంతులూరి



పాదిలి మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్యను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపి. పొదిలి కొండ శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులు ఎప్పుడు వారికి ఉండాలని భవిష్యత్తులో ఇంకా మరెన్నో పదవులు చేపట్టాలని కోరుకుంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులు దంతులూరి వెంకట్రావు ఉన్నారు.

# ప్రకాశంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకొస్తాం

**గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతానికి కృషి చేస్తాం**

**మీడియాతో జిల్లా ఇన్‌చార్జ్ సత్యేంద్రబాబు, అధ్యక్షులు షేక్ సైదా**



ఒంగోలు, మేజర్‌న్యూస్: షర్మిలమ్మ రాకతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించు కుందని ప్రకాశం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గౌతు సత్యేంద్ర బాబు అన్నారు. గురువారం ఒంగోలు వచ్చిన ఆయన నగరంలోని డిసీసీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు షేక్ సైదా అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి షర్మిలరెడ్డి నాయకత్వంలో రాష్ట్రం లోని ప్రతి నాయకుడు సైనికుడిలా పనిచేయబోతున్నారని తెలిపారు. మన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గాని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గానీ కేవలం అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయన్నారు. కానీ దేశానికి స్వాతంత్రం తీసుకు రావడం కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ప్రజల క్షేమాన్ని దేశాభివృద్ధిని కోరుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష స్థానంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందన్నారు. రానున్న మూడు రోజులలో డిసిసి అధ్యక్షులు షేక్ సైదా, పార్టీ జిల్లా ఇన్చార్జ్ గౌతు సత్యేంద్ర బాబు ప్రకాశం జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాలలో పర్యటించనున్నారని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలపర్తి విజేష్‌రాజ్ మాట్లాడుతూ షర్మిలారెడ్డి నాయకత్వం లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలప డుతుందని పూర్తి నమ్మకం ఉందన్నారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన జిల్లా ప్రకాశం జిల్లా అని, జిల్లాలో ఎన్నో ప్రధాన సమస్యలు ఉన్నాయని, వెలుగొండ ప్రాజెక్టు, దొనకొండ ఇండస్ట్రియల్ కారిడార్, ఒంగోలు పాల డైరీ, గుండ్లకమ్మ బ్రిడ్జి లాంటి సమస్యలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉద్దండి మల్లికార్జున్, ఉంగరాల శ్రీను, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రిహానాబాను, యూత్ కాంగ్రెస్ నాయకులు దాసరి రవి కైపు వెంకటకృష్ణారెడ్డి, గిద్యోను, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొడ్డు సతీష్, చిరంజీవి, గుత్తి రాజు పాల్గొన్నారు.

## మంత్రి రామానాయుడ్నీ కలిసిన హర్ష ప్రీతం దేవ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామా నాయుడును వారి మిత్రుడు డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతి లోని మంత్రి ఛాంబర్‌లో గురువారం కలుసుకున్నారు. బొకెను ఇచ్చి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. తన మిత్రుడు డాక్టర్ నిమ్మల రామా నాయుడు భవిష్యత్‌లో ఇంకా ఉన్నత స్థాయిలో మంచి పదవులను పొందాలని డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఆకాంక్షించారు.

## ఎక్ఛ్సేంజ్ సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



పొదిలి మేజర్‌న్యూస్: నూతన ఎక్ఛ్సేంజ్ సీఐగా బాధ్యతలు చేపట్టిన టి అరుణ కుమారిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి ఆవులూరి ఎలమంద, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దుస్, మండల కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

# శ్రీ సూర్య విద్యా నికేతన్‌లో నవరాత్రి ఉత్సవాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ :అక్టోబర్ మూడవ తేదీన స్థానిక ఒంగోలులోని అన్నవరప్పాడు రెండవ లైన్‌లోని శ్రీ సూర్య విద్యానికేతన్ పాఠశాలలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిపామని పాఠశాల కరస్పాండెంట్ రామాల వెంకటరామిరెడ్డి తెలిపారు. 8వ తరగతి విద్యార్థినిలు 'దసరా వచ్చిందయ్యా' అంటూ ప్రదర్శించిన నృత్యం ఆహుతులను అలరించింది. నవరాత్రుల ప్రాముఖ్యతను విశదపరుస్తూ 8, 9, 10వ తరగతి విద్యార్థులు నవదుర్గల వేషధారణతో నృత్య రూపకాన్ని ప్రదర్శిస్తూ మహిషాసురుని వధించిన ఘట్టాన్ని అద్భుతంగా అభినయించారు. ఉపాధ్యాయులు నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రకాలైన ప్రసాదాలను తయారు చేశారు కరస్పాండెంట్ రామాల వెంకటరామిరెడ్డి దసరా ప్రాముఖ్యతను తెలియజేశారు నవరాత్రి ఉత్సవాలు ప్రిన్సిపాల్ బిఎస్ఆర్ శాస్త్రి పర్యవేక్షణలో ఉత్సాహంగా జరిగాయి. ఎనిమిదో తరగతి విద్యార్థి సంతోష్ దసరా ప్రాముఖ్యతను తెలుపుతూ అందరి మనసులను ఆకట్టుకున్నాడు.

ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి శారదా రాణి వైస్ ప్రిన్సిపాల్ అనురాధ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రులు



కొరిశపాడు, మేజర్‌న్యూస్: దేవి శరన్నవరాత్రులలో భాగంగా కొరిశపాడు మండలం, మేదరమెట్ల గ్రామంలోని శ్రీ కనకదుర్గ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో దసరా నవరాత్రులను అత్యంత వైభంగా నిర్వహించారు. అందులో భాగంగా గురువారం మొదటిరోజు బాలత్రిపురసుందరీ దేవి అలంకారణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాలలో దేవి నవరాత్రులను ఘనంగా ప్రారంభించి. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నూతన ఎండీఓని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



పొదిలి మేజర్‌న్యూస్: నూతన ఎండిఓగా బాధ్యతలు చేపట్టిన జి.శోభన్‌బాబుని గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన పూలమాల వేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి ఆవులూరి ఎలమంద,పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దుస్, మండల కన్వీనర్ మీగడ ఓబుల్ రెడ్డి. మాజీ సర్పంచులు ఉలవగోపి, మల్లవరం వెంకటరావు పాల్గొన్నారు.

# కిమ్స్‌లో అరుదైన అత్యాధునిక చికిత్స

## ఆపరేషన్ లేకుండానే కవాటాల మార్పిడి విజయవంతం

### మీడియాతో డాక్టర్ కపిల్ కార్తికేయరెడ్డి వెల్లడి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని కిమ్స్ హాస్పిటల్‌లో కార్డియాలజీ విభాగంలో ట్రాన్స్కాథెటర్ అయోర్టిక్ వాల్వ్ రీప్లేసెంట్ అను అతాధునికమైన చికిత్స చేయడం జరిగిందని డాక్టర్ కపిల్ కార్తికేయ రెడ్డి వెల్లడించారు. గురువారం హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చికిత్సకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేశారు. ఆపరేషన్ లేకుండానే మూసుకు పోయిన గుండెలోని కవాటాలను ఈ చికిత్సదాకా మారెడి చేసి అరుదైన ఘనతను సాధించామని తెలిపారు. మన దేశంలో ఈ చికిత్సచేసే అతి తక్కువ ఆసుపత్రుల జాబితాలో మన ఒంగోలు కిమ్స్ హాసిటల్ చేరిందన్నారు. 76 ఏళ్ళ వృద్ధునికి పరీక్షలు చేసి అతనికి గుండెలో అయోర్టిక్ వాల్ అను కవాటం పూర్తిగా దెబ్బతినదని వైదులు గుర్తించారు. ఇతనికి ఇంతకు ముందే బైపాస్ ఆపరేషన్ జరిగి, ఊపిరితిత్తుల సమస్య కూడా ఉండటం వలన ఓపెన్ హార్ట్ సర్జరీ దారా కవాటాన్నిమారడం పేషెంట్ ప్రాణానికి చాలా ప్రమాదం అని గుర్తించి చికిత్స చేయడం జరిగిందన్నారు. ఈ చికిత్సను విజయవంతంగా పూర్తి చేసినందుకు డాక్టర్ కపిల్ కార్తికేయ రెడ్డిని హాసిటల్ యాజమాన్యం ఇతర వైద్య సిబ్బంది అభినందించారు. ఈ సమావేశంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె. అంకిరెడ్డి, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు.

# గ్రానైట్ స్లాబ్‌ల అక్రమ రవాణాను నియంత్రించాలి

## జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మైనింగ్ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో గ్రానైట్ స్లాబ్‌ల అక్రమ రవాణాను నియంత్రించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా మైనింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా అధ్యక్షతన జిల్లాలో గ్రానైట్ స్లాబ్‌ల అక్రమ రవాణాపై జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో గ్రానైట్ స్లాబ్‌ల అనధికార రవాణాను నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలుపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు జారిచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలో గ్రానైట్ స్లాబ్‌ల అనధికార రవాణాను నియంత్రించేందుకు రెవెన్యూ, పోలీస్, కమర్షియల్ ట్యాక్స్, మైన్స్ మరియు జియాలజీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అవసరమైన మేర మొబైల్ టీంలను ఏర్పాటుతో పాటు కమిటీలో చర్చించిన విధంగా రెండు చెక్ పోష్టులను ఏర్పాటుతో పాటు అవసరమైన ప్రదేశాల్లో సిసిటివి లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ మైనింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో గ్రానైట్ స్లాబ్‌ల అక్రమ రవాణాపై ఇటీవల తరచూ పిర్యాదులు వస్తున్నాయని, గ్రానైట్ స్లాబ్‌ల అక్రమ రవాణాను నియంత్రించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారులను ఆదేశించారు. ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం చీమకుర్తిలోని బూదవాడ, ఆర్ఎల్‌పురం, చీమకుర్తి గ్రామాలలో 85 బ్లాక్ గెలాక్సీ గ్రానైట్ క్వారీ లీజులు పనిచేస్తున్నాయని, సగటున జిల్లాకు 250 కోట్ల రూపాయలు రెవెన్యు వస్తున్నదని, ఉత్పత్తి చేసే గ్రానైట్ మెటీరియల్‌లో 80 శాతం విదేశాలకు ప్రధానంగా చైనా, థైవాన్, యూరోపియన్ దేశాలకు ఎగుమతి చేయబడుతోంది.

మిగిలిన 20 శాతం గ్రానైట్ పదార్థం స్థానిక గ్రానైట్ కటింగ్, పాలిషింగ్ పరిశ్రమలలో ప్రాసెస్ చేయబడుతోందని, గత 5 సంవత్సరాల్లో జిల్లాలో గ్రానైట్ స్లాబ్‌ల అక్రమ రవాణాపై 1225 కేసులు నమోదు చేసి 206.31 కోట్ల రూపాయలు పెనాల్టీ విధించినట్లు మైనింగ్ శాఖ డిడి రాజశేఖర్ వివరించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి నాగేశ్వర రావు, డిటిసి సుశీల, కమర్షియల్ ట్యాక్స్, మైన్స్, జియాలజీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి హామీలకు శ్రీకారం

## అంబేద్కర్‌కాలనీలో ఎలక్ట్రికల్ పోల్స్ నిర్మాణం – ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్

మద్దిరాలపాడు, మేజర్‌న్యూస్ : మద్దిరాలపాడు పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలకు శ్రీకారం చుట్టినట్లు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్ అన్నారు. హామీ ప్రకారం గ్రామ అంబేద్కర్ కాలనీలో ఎలక్ట్రికల్ పోల్స్‌లను నిర్మించారు. సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్, జిల్లా ఎలక్ట్రికల్ డిఈ కట్టా వెంకటేశ్వర్లు, ఎలక్ట్రికల్ డిఈ మాకినేని హరిబాబు, ఏడి, మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్ , క్లస్టర్ ఇంచార్జి గుమ్మడి సాయి బాబా, కాకర్ల లక్ష్మి వరప్రసాద్, గ్రామ సర్పంచ్ స్వర్ణ అనురాధ, షైక్ ఖజావాలి, గ్రామ పార్టీ అధ్యక్షులు పెనుబాకు సునీల్, దివి పున్నారావు, మండల నాయకులు, గ్రామ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలైనా అర్పిస్తాం...

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

- కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకే ప్రైవేటీకరణ
- విశాఖ ఉక్కు జోలికి వస్తే తగిన గుణపాఠం తప్పదు
- 3వ రోజు చేరిన నిరసనదీక్షలలో వక్తలు కేంద్రానికి హెచ్చరిక



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రాణాలైనా అర్పిస్తాం...విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకుంటామని పలువురు వక్తలు అన్నారు. ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం వద్ద సంయుక్త కిసాన్ మోర్చా, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు నిరసనగా చేపట్టిన నిరసన కార్యక్రమం గురువారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. మూడవ రోజు కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు, కౌలు రైతుల సంఘాల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షవర్గంగా ఆంధ్రప్రదేశ్ రైత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు వ్యవహరించారు. నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించిన సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ 32మంది విద్యార్థుల బలిదానంతో విశాఖఉక్కు కర్మాగారాన్ని ఆంధ్రరాష్ట్ర ప్రజలు సాధించుకున్నారన్నారు. నాటి రాష్ట్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు ఏర్పాటుకు ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిందన్నారు. ఇప్పటికైనా కేంద్రం తన ఆలోచనలను విరమించుకోవాలని హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారానికి సొంత గనులు కేటాయించకుండా, ముడిసరుకు తగినంత అందకుండా ప్రభు త్వాలు ఉక్కు ఫ్యాక్టరీని మీరు గారిచేందుకు కుట్రలు పన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్యలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జురి జయంతి బాబు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే మౌలాలి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, హేతువాద సంఘం రాష్ట్రప్రధానకార్యదర్శి జె వి కృష్ణయ్య, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ అధ్యక్షులు దాసరి సుందరం, బీఎస్పీ రాష్ట్ర నాయకులు ధరణికోట లక్ష్మీనారాయణ, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పల్లెపాటి పేరయ్య, ప్రముఖ రచయిత పిన్నిక శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్.కె సైదా, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.కె మాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, కనిగిరి మండలాల నుండి అధిక సంఖ్యలో రైతులు, రైతు కూలీలు, మహిళలుపాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో దామచర్ల సత్య పూజలు





మర్రిపూడి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నేపథ్యంలో మర్రిపూడి కొండపై వెలసిన పృదులగిరి లక్ష్మి నరసింహస్వామి వారి ఆలయంలో ప్రత్యేకపూజ కార్యక్రమంలో దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఆధ్వర్యంలో అర్చకులు వేద మంత్రాలతో దామచర్ల సత్యకు స్వాగతం పలికారు. ఈనెల 5వ తేదీశనివారం మంగళ గిరిలో నూతన చైర్మన్‌గా ప్రమాణ స్వీకార మహోత్సవం జరగనున్న సందర్భంగా ముందుగా లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులు అందుకునేందుకు స్వామివారిని దర్శించుకోవడం జరిగిందని సత్య తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో మరిపూడి మండల నాయకులు దామచర్ల సత్యాను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి యర్ర మోతు శ్రీనివాసులు, మండల టిడిపి కన్వీనర్ చేరెడ్డి నర్సారెడ్డి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు తుళ్లూరి నరసింహా రావు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు హను మారెడ్డి, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ జాగర్లమూడి రామారావు, పొదిలి మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు, మాజీ మండల కన్వీనర్ యర్రంరెడ్డి వెంకట్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సొరెడ్డి యోగి రెడ్డి, సొరెడ్డి పుల్లారెడ్డి, రేగుల శ్రీను, మాకినేని శ్రీను, మాజీ సర్పంచులు లకులు, బొమ్మినేని శ్రీను, గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కోటేశ్వరరావు, శ్రీను, ఎస్సీ విభాగం నాయకులు గురిజాల రాజేష్, పాటిబండ్ల రమేష్, తదితరులు ఉన్నారు.

# పొదిలి పెద్ద చెరువు, చిన్న చెరువు భూముల అక్రమణాల దారులపై చర్యలు తీసుకోవాలి



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి పెద్ద చెరువు,చిన్న చెరువు భూముల అక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని పొదిలి మండల సిపిఐ కార్యదర్శి కె.వెంకటరత్నం డిమాండ్ చేశారు. వాగులు, కాలువలను సైతం ఆక్రమించారని,పెద్ద చెరువు చిన్న చెరువు లు భూ కబ్జాలు చేసి, ప్లాట్లుగా వేసి ఇండ్ల నిర్మాణాలు జరిపి వారి ఇష్టానుసారంగా అమ్మి సొమ్ము చేసుకున్న భూ కబ్జాదారులపై సంబంధిత అధికారులు చర్యలు లేవన్నారు. పొదిలి చిన్న చెరువు అలుగు వాగు నుండి దర్శి రోడ్డులో గల తోళ్ళమడుగు వాగు వరకు అధికారులు సర్వే నిర్వహించి కోట్ల రూపాయల భూములు కబ్జాలు చేసిన భూకబ్జాదారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అదే విధంగా పొదిలి పెద్ద చెరువుకు సంబంధించి చెరువు విస్తీర్ణం 700 ఎకరాలపైగా ఉందని, అందులో 100 ఎకరాలకు పైగా చెరువు కబ్జాచేసి అక్రమంగా నిర్మాణాలు చేపట్టారన్నారు. పెద్ద చెరువు అలుగు భూములు కాలువల భూములు యథేచ్ఛగా నిర్మాణాలు చేపట్టారు. భారీ వర్షాలు కురిస్తే వర్షపు నీరు పోయే వీలు కూడా లేదన్నారు. చెరువు కాలువలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు అప్పుడు ఆ నీరు పొదిలి పట్టణం నందు ఊరి మీద పడుతుంది. ఊరు మునుగుతుంది.ఈ భూకబ్జాదారుల ధనదాహానికి ఆస్తి, ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. జరుగుతుంది. భూకబ్జాదారులు ఆక్రమించి నిర్మించిన భవనాలను, కట్టడాలను హైదరాబాద్‌లో కూల్చివేసిన (హైడ్రా) తరహాలో కూల్చివేసి, చెరువుల భూములను ప్రభుత్వం వారు స్వాధీన పరుచుకోవాలి. అదేవిధంగా పొదిలి మండల రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని భారత కమ్యూనిష్టు పార్టీ తరపున తాను డిమాండ్ చేస్తున్నామన్నారు.

## విద్యార్థిని సులోచనను అభినందించిన హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక ఆల్ఫాస్కూల్ లో దుర్గాదేవి అమ్మవారి ఆకారాన్ని చిత్రీకరించిన తొమ్మిదో తరగతి విద్యార్థిని కల్లం సులోచనను పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు అభినందించారు. చదువు తోపాటు చిత్రలేఖనంలో నైపుణ్యం సాధించడానికి నిదర్శనమే అమ్మవారి చిత్రాన్ని కేవలం పసుపు, కుంకుమ మరియు బొగ్గు వాడి రెండు గంటలలో చిత్రీకరించి అబ్బురపరిచింది. ఈ సందర్భంగా రితీష్ టీ నాయర్ సులో చనను అభినందించారు. ఈకార్రయమంలో పాఠశాల హెడ్ మాస్టర్ ఏడు కొండలు, నజీర్, శశికళ, ఉపాద్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కుందుర్తిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కుందుర్రు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాలను మండల ఇన్చార్జి వ్యవసాయ అధికారి అంజిరెడ్డి ప్రారంభించారు రైతులు వరి పంట సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు మెలకువలకు సంబంధించి వ్యవసాయ అధికారులు అనుబంధ శాఖల అధికారులు ఇచ్చే సలహాలను పాటించాలని తద్వారా పెట్టుబడి తగ్గి దిగుబడి పెంచుకునే అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు ఎరువులను కూడా తగు మోతాదులో ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులను సంప్రదించి మోతాదులు వేసుకోవాలని ఆయన తెలిపారు అనంతరం వరి పొలంలో మెలకువలు గురించి రైతులకు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ మాధురి గ్రామ వ్యవసాయ సహాయకులు శివాజీ ఎడ్లపల్లి మురళి కొపోక కొండలు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా ఈశ్వరమ్మ బాధ్యతలు స్వీకరణ



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: కొనకనమిట్ల మండలపరిషత్ అభివృద్ధి అధికారిగా ఈశ్వరమ్మ గురువారం నూతనంగా బాధ్యత చేపట్టారు. ఈమె నెల్లూరు జిల్లా ఉదయగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో ఎ. శ్రీనివాస మూర్తి బాపట్ల జిల్లా చినగంజాం మండలానికి బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో ను సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు.

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రతిఒక్కరికీ ఉపాధి కల్పించాలని జాతీయ ఉపాధిహామీ పథకం కింద గ్రామాల్లో పనులు చేపడుతున్నట్లు ప్రతిఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అరివేముల ఎంపిటిసి బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) అన్నారు. గురువారం చెర్లోపల్లి పంచాయతీలో 2025-26 సంవత్సరానికి ఉపాధిపనుల ప్రణాళికపై సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో అవసరమైన పనులను గుర్తించి ప్రజలకు వివరించారు అదేవిధంగా ఉపాధిహామీ పథకం కింద చేపట్టవలసిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఉపాధి పనుల్లో సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడకుండా చూడాలని అదేవిధంగా అర్హతవున్న ప్రతిఒక్కరికీ జాబ్ కార్డులు ఇచ్చి పనికి అవకాశం కల్పించాకాని ఉపాధి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి పథకం ఇసి రతన్ బాబు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రులు

### విద్యుత్ దీపాలతో ముస్తాబైన పలు దేవాలయాలు

### భక్తిశ్రద్ధలతో అమ్మవారి పూజలు

### మొదటిరోజే కిటకిటలాడిన దేవాలయాలు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: దేవి శరన్నవరాత్రులలో భాగంగా నాగులుప్పలపాడు మండలంలోని ఆయా గ్రామాలలోని దేవాలయాలలో దసరా నవరాత్రి వేడుకలు అత్యంత వైభంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అయిన గురువారం బాలత్రిపురసుందరీ దేవి అలం కారణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మ వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఘనంగా ప్రారంభమైన దేవీ నవరాత్రులు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాలలో ప్రముఖ దేవాలయాలలో దసరా నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని సంతమాగులూరు కొప్పరం మిన్నికల్లు వెల్లలచెరువు ఏల్చూరు కొమ్మాలపాడు కుందూరు గ్రామాలలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అయ్యా దేవాలయాలలో మొదటి రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరిగా దర్శనమిచ్చారు.

## నూతన ఎండిఓగా శోభన్‌బాబు



పొదిలి మేజర్‌న్యూస్ : పొదిలి మండలం పరిషత్ అభివృధికారి పదవి బాధ్యతను గురువారం స్వీకరించిన జి శోభన్ బాబు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీకృష్ణ కొత్తపట్నం బదిలీ అయ్యారు.అయిన దర్శి నుండి బదిలీపై పొదిలి వచ్చారు. నూతన వచ్చిన ఎండిఓని పంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి రైతు ఈ -పంట నమోదు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి భాస్కర్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ననుసరించి వ్యవసాయ, అనుబంధశాఖల ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం చంద్రపాడు మరియు పల్లమల్లి గ్రామాలలో జరిపినట్లు చీమకుర్తి మండల వ్యవసాయాధికారి డి.వి.భాస్కర్ తెలిపారు. మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ భాస్కర్ మాట్లాడుత ప్రతి మంగళ, బుధ వారాలలో రోజూకు రెండు గ్రామాలు చొప్పున పొలం పిలుస్తోంది కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఆయన మాట్లాడుతూ మాట్లడుతూ పి.ఎం.కిసాన్ పొందాలంటే తప్పనసరిగా ఈ-కెవైసి చేసుకోవాలని సూచించారు. పంట వేసిన ప్రతి రైతు ఈ-పంట నమోదు చేసుకొంటే కలిగే ప్రయోజనాలు. కంది, వరి పంటలను పరిశీలించి పురుగులు మరియు తెగుళ్ల పాటించ వలిసిన నివారణ పద్ధతులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యయసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ పశు సంవర్ధక సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.



## నేటి నుండి 'పొన్నూరు' ఆధ్యాత్మిక ప్రవచనాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా స్వర్ణకంకణ గ్రహీత, సుమధుర సాహితీభూషణ, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులుచే పలు దేవస్థానాల వారి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు ఏర్పాటు చేసినట్లు ప్రకాశంజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి తెలిపారు. 4వ తేది కేశవస్వామిపేటలోని లలితాశ్రమంలో 'దేవీ వైభవం', 6వ తేది మంగమూరురోడ్డులోని అచలానంద ఆశ్రమంలో 'మహాలక్ష్మి వైభవం', 7వ తేది సంతపేట సాయిబాబా మందిరంలో 'నవదుర్గ వైభవం' అనే అంశాలపై, కేశవస్వామిపేటలోని శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానంలో మంత్రిప్రగఢ ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో మంత్రిప్రగఢ నరసింహారావు స్మృత్యర్థం 7వ తేది 'దేవీఅశ్వధాటి', 8వ తేది 'మహిషసురమర్ధని స్తోత్ర మహిమ, 9వ తేది 'మూలానక్షత్రం విశిష్టత' నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 10వ తేది శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం, శ్రీగిరిలో 'తిరుమల బ్రహ్మోత్సవవైభవం' 12వ తేది శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం, శ్రీశైలంలో 'దేవీ శరన్నవరాత్రుల వైభవం'. 13వ తేది శ్రీరమణ ఆధ్యాత్మిక కేంద్రం, ఒంగోలులో 'కంచి పీఠాధిపతి నడిచేదైవం శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర మహాసరస్వతీ స్వామి'పై పొన్నూరు వేంకట శ్రీనివాసులు ఆధ్యాత్మిక ప్రవచనాలు చేస్తారని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయా అంశాలలోని ఆధ్యాత్మిక, సాహిత్య సౌరభాలను ఆస్వాదించవలసినదిగా కోరారు.

## సమాచార హక్కు చట్టంపై రైతులకు అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సమాచార హక్కు చట్టంపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారిణి కె.రాధ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమాచారహక్కు చట్టం విధివిధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పది రూపాయల ఫీజు చెల్లించి ముప్పై రోజుల్లో అవసరమైన సమాచారం సమాచార హక్కు చట్టం ద్వారా పొందవచ్చని అంతేకాకుండా అధికారుల్లో జవాబుదారీతనం పారదర్శకపాలన అవినీతిని అరికట్టడానికి సమాచారహక్కు చట్టం ఉపయోగపడుతుందని ప్రజలు రైతులు సమాచారహక్కు చట్టంపై అవగాహన కలిగి అవసరమైన సమాచారం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో కె.రాధ, ఇంచార్జి ఎంపిడిఓ ఖాదరబీ, డిటి వెంకటేశ్వర్లు, ఇఒపీఆర్డీ సుందరరామయ్య, ఎపియం లక్ష్మీనారాయణ, స్థానిక సర్పంచ్ శ్రీరాంపద్మావతి, ఉపసర్పంచ్ నరసయ్య, వ్యవసాయ, సచివాలయ, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## గట్లపై కలుపు, పిచ్చి గడ్డిని తొలగించాలి



నగరం, మేజర్‌న్యూస్: విచక్షణా రహితంగా ఆయా రకాల క్రిమి సంహారక, శిలీంద్రనాశని మందులు పిచికారి చేయరాదని స్థానిక మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని పెద్దవరం, తోటపల్లి గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రమేష్‌బాబు పాల్గొని మాట్లాడుతూ గట్లపై వున్న కలుపు, పిచ్చి గడ్డిని ఎప్పటికప్పుడు తొలగించాలని, నత్రజని ఎరువులు సిఫార్సుకు మించివాడరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్‌లు కొనకాల వెంకటేశ్వరరావు, కోటా హరేరాం, వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరావు, గ్రామ ఎంపిఇఓ ధన్యత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇలవరంలో పొలం పిలుస్తుంది



కొండెపి, మేజర్‌న్యూస్: పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ఇలవర గ్రామంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా జీవామృతాన్ని తయారు చేయడం జరిగింది. దీని తయారీకి పది లీటర్ల ఆవు మూత్రం పది కేజీల ఆవు పేడ రెండు కేజీల బెల్లం రెండు కేజీల శెనగపిండి పిడికెడు పుట్ట మట్టి 100 లీటర్ల నీటిలో ఒక డ్రమ్ములో అన్నిటిని కలిపి ప్రతిరోజు ఉదయము సాయంత్రము వారం రోజులు సవ్య దిశలో కలియ తిప్పుకోవాలి ఇలా కలియ తిప్పటం వల్ల మంచి బ్యాక్టీరియాలో పెరగటం జరుగుతుంది. దీనిని పంటపై స్ప్రే చేయవచ్చు లేదా పొలంలో నీటితో కలిపి పారించవచ్చు. దీనివల్ల భూమిలో సూక్ష్మజీవులు నిద్రావస్థ నుంచి మేల్కొంటాయి. వానపాములు అభివృద్ధి చెందుతాయి. పంటలో ఆకుల మీద గుడ్లు పెట్టకుండా కాపాడుతుంది నివారిస్తుంది. ఈ కార్యక్రమంలో కొండపి మండల ఏవో విజయ్ కుమార్, వీఏఏ డి.శ్రీనివాసరావు హార్టికల్చర్ ఆఫీసర్ ప్రత్యూష, ఎంఐఎవో సుజాత, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది యూనిట్ ఇన్చార్జి ఎల్‌టు డి.మందాకిని, డి.జ్యోత్స్న జీకే మస్తాన్, ఇలవర రైతులు పాల్గొనడం జరిగింది.

## చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాలు ప్రారంభం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: దేవీశరన్నవరాత్రుల సందర్భంగా మండలకేంద్రమైన సిఎస్ పురంలోని అతిపురాతన మహిమాన్వితమైన శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో గురువారం దసరా ఉత్సవాలను వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవ స్థానం లో అమ్మవారిని స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరిం చారు. అనంతరం దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వ ర్యంలో కళశ ప్రతిష్ఠాపన చేసి ఉభయదాతలచే గణేష్, నవగ్రహ పూజలు చేశారు. అనంతరం స్థానిక ప్రధాన రహదారి రాములవారి దేవస్థానం నుండి మహి ళలు కళ శాలతో వేదమంత్రాలు మేళతాళాలతో దేవస్థానం వరకు శుద్దిజలం తీసుకువచ్చి ఆవరణలో అమ్మవారికి అర్చకు లు శ్రీకృష్ణశర్మ మంత్రోచ్ఛరనల మధ్య వైభవంగా అభిషే కం పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారిని విశేష అలంకరణ చేసి పూజలను నిర్వహించి నైవేద్యం సమర్పి ంచి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. విజ యదశమి సందర్భంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను అమ్మ వారిని వివిధ అలంకరణలు చేసి తొమ్మిదిరోజుల పాటు నిర్వహించనున్నట్లు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

# ర్యాగింగ్ రహిత కళాశాల మా లక్ష్యం: అసోసియేట్ డీన్




బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల నందు యాంటీ ర్యాగింగ్ అవేర్నెస్ ప్రోగ్రాంను డాక్టర్ డి డి స్మిత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. న్యాయవాది ఆర్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యాంటీ ర్యాగింగ్ వలన వచ్చు ఇబ్బందులు సీనియర్ జూనియర్ ని అసభ్యకరంగా మాట్లాడిన చట్టరీత్య కొన్ని సెక్షన్ల కింద కఠినమైన నిబంధనలు ఉంటాయని తెలియజేశారు. బాపట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ అహ్మద్ జానీ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే ర్యాగింగ్ జోలికి వెళ్లకుండా ఉండాలని సూచించారు. విద్యార్థులను ఎవరికీ తెలియకుండా ర్యాగింగ్ అనే పేరుతో హర్ట్ చేస్తే ఎవరు చూడలేదు కదా తెలియదు కదా అని అనుకుంటారు కానీ ఏ విధంగా అయినా చిన్న క్లూ ద్వారా ఆయన కనిపెట్టి వచ్చును.ఈ ర్యాగింగ్ అనేది పెద్ద ప్రమాదకరమైంది అలాంటివి ఎవరూ చేయకండి అలాంటివి చేస్తే కఠిన శిక్షలు అనుభవిస్తారు. అసోసియేట్ డీన్ డా. డిడి స్మిత్ మాట్లా డు తూ ర్యాగింగ్ రహిత కళాశాల లక్ష్యంగా అన్ని చర్యలు తీసు కుంటున్నామని కమిటీలు వేసామని ఫోన్ నెంబర్లు ప్రదర్శ నగా ఉంచామని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలిగిన ఫిర్యాదు చేసి సంప్రదించవచ్చు పేర్కొన్నారు. డా. కె. వి. ఎస్. రామిరెడ్డి, డా. జి రవిబాబు, డా. బి రాజ్ కిరణ్, డా. డి విజయ్ కుమార్, డా. కే కృపావతి, డా. కే లావణ్య అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవిగా అమ్మవారు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మండలంలోని అమ్మవార్ల దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.స్థానిక శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో గురువారం శ్రీవాసవి అమ్మవారిని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవిగ,శ్రీపార్వతి అమ్మవారిని శ్రీ పార్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు.అమ్మవారి పూజలో దేవస్థాన ధర్మకర్తలు స్వర్గీయ తాడిపత్రి కృష్ణమూర్తి కుమార్తె కొల్లిపర నాగ వెంకట సురేంద్రనాథ్ - వాసవి పుష్పాంజలి దంపతులు,మద్దుల చంద్ర కిషోర్-నళిని,తూనుగుంట్ల నాగభూషణం-బేబీ రాణి ఆత్మూరి వాలేశ్వరావు-భవాని బొలిశెట్టి వెంకటేశ్వరరావు-శివ పార్వతి దంపతులతో పాటు మరో ఐదుగురు దంపతులు పూజలో పాల్గొన్నారు.అమ్మవారికి అలంకారాలను మద్దుల నారాయణమ రో నలుగురు చేయించారు. మద్దుల విజయ్ కుమార్-రేవతి దంప తులు మరో ఇరువురు ప్రసాద ద్రవ్యాలను అందించారు. లక్కీ డీప్ ను చీమకుర్తి అరుణ్ కుమార్, బూర్లె కిరణ్ కుమార్ లు స్పాన్సర్ చేశారు.ఈ కార్యక్రమాలను దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా, గౌర వాధ్యక్షులు మానేపల్లి చిన బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి ఆలపాటి ఉపేంద్ర, కోశా ధికారి మాజేటి వెంక టేశ్వరరావు కమిటీ సభ్యులు,మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# పిహెచ్‌సీని జాతీయ స్థాయిలోని క్వాలిటీ అసెస్మెంట్ టీం పరిశీలన




నగరం, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ధూళిపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ స్థాయిలోని నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్ టీం పరిశీలించింది. గురువారం ఢిల్లీ నుంచి వచ్చి ఈ టీంలో డాక్టర్ ఎ. ఈశ్వరి, డాక్టర్ సబిర్‌పటేల్, డాక్టర్ కిషోర్‌లున్నారు. పరిశీలకులు వైద్యశాలలోని ప్రాంగణం, రికార్డులను, వసతులు, ఫర్నిచర్, పరికరాలను పరిశీలించారు. వైద్య సిబ్బంది చేస్తున్న ఉద్యోగం, సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. పిహెచ్‌సీలోని అన్ని శాఖలతో సమావేశమై సక్రమంగా పని చేయాలంటూ పలు సూచలను చేశారు. కార్యక్రమంలో ధూళిపూడి పిహెచ్‌సి డాక్టర్ జాన్‌ప్రసాద్, డాక్టర్ నజీలాపర్వీన్, డాక్టర్ ప్రశాంతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎస్. బాబురావు, సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రైతు సంక్షేమాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు, ఎంపిటిసి బొమ్మనబోయిన వెంగయ్య, సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకటస్వామి అన్నారు. గురువారం మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ప్రభుత్వం రాయితీపై రైతులకు పొద్దు తిరుగుడు విత్తనాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు రైతులకు అందించిన అనంతరం మాట్లాడుతూ గతప్రభుత్వం రైతులను విస్మరించినట్లు రాష్ట్రంలో నూతనంగా అధికారం చేపట్టిన తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ ప్రజా సంక్షేమం రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి కృషిచేస్తున్నట్లు రైతులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.వెంగయ్య, కె.వెంకటస్వామి, సచివాలయ సిబ్బంది, రైతు సేవా కేంద్ర సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులకు దూరంగా ఉండ వచ్చునని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని శివనగర్ కాలనీలో గురువారం మున్సిపల్ చైర్మన్ పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుధ్య సిబ్బందితో డ్రైనేజీ కాలువలలోని పూడికలు, వ్యర్థాలను తొలగింపజేశారు. అనంతరం అక్కడ ఉన్న పిచ్చి మొక్కలను వారితో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన గృహాలను ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటామో పరిసర ప్రాంతాలను కూడా అంతే పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇళ్ల వద్దకు వచ్చే పారిశుధ్య కార్మికులకు వాటిని అందజేయాలన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ సెక్రటరీ షేక్ రహమతుల్లా, రాజా, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరీదేవి అవతారంలో అమ్మవారు



నగరం, మేజర్‌న్యూస్: దేవి శరన్నవ రా త్రుల్లో భాగంగా మండల కేంద్రమైన నగ రం సంతబజారులో ఏర్పాటు చేసిన అమ్మవారు బాల త్రిపుర సుందరీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతిరోజూ నిర్వహించే పూజాకార్యక్రమంలో భాగం గా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు గావించారు.

## కనకదుర్గమ్మ తల్లికి పూజలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం పంచాయతీ బంగారురెడ్డిపాలెంలో దసరా మహోత్సవాల్లో భాగంగా దేవి శరన్నవ రాత్రులు పురస్కరించుకొని ఆట్ల రాజ్ కుమార్ రెడ్డి సహకారంతో కనకదుర్గమ్మ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అట్ల రాజ్ కుమార్ రెడ్డి, నాగేశ్వరి దంపతులు అమ్మ వారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరేడు విద్యార్థులకు ఒకేషనల్ ఇంటర్న్ షిప్



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పాతాళం వెంకట సుబ్బయ్య శ్రేష్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఒకేషనల్ ఇంటర్న్‌షిప్ నిర్వ హించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పన్నూరు శ్రీనివాసులు గురువారం తెలిపారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఒకేషనల్ కోర్సుల్లో పని అనుభవంలో భాగంగా పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు రిటైల్ విభా గంలో ట్రైనర్ తడవర్తి ధనలక్ష్మి సింగరాయకొండలోని స్మార్ట్ రిటైల్ స్టోర్‌ను విద్యార్థులను సందర్శింపజేసి రిటైల్ రంగానికి సంబంధించిన అంశాలపై, హెల్త్ కేర్ విభాగంలో ట్రైనర్ కుంచాల శైలజ కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శింపి రక్త పరీక్ష,ఓపి విధానము వైద్య సేవలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఒకేషనల్ ట్రైనర్ కృష్ణ పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులకు ఇంటర్ షిప్ నిర్వహించటం పట్ల పాఠశాలతల్లిదండ్రుల కమిటీ చైర్మన్ కోటంగారి బాలేశ్వరరావు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ : ఎస్సై

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక ట్రంకు రోడ్డు నాలుగు కూడలి గురువారం ఎస్సై వి.నాగమల్లేశ్వ రరావు ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో నడుపుతున్న ప్రతి ఒక్క డ్రైవర్‌కు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు బండికి ఇన్సూరెన్స్ ఉండాలని తెలిపారు. అలాగే ఆటో డ్రైవర్లు యూనిఫామ్ వేసుకోవాలని సూచించారు. ఆటో డ్రైవర్లు ట్రంకు రోడ్డు మీద ఆటోలను అడ్డంగా నిలబెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని ఆటో డ్రైవర్లకు ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు హెచ్చరించారు.

## రోగులకు దుప్పట్లు పంపిణీ



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని కమ్యూనిటీ వైద్యశాలలోని చిన్న పిల్లల వార్డులోని రోగులకు బిజేపి జిల్లా కార్యదర్శి నరాల శ్రీనివాసులు రెడ్డి గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలను కార్పొరేట్ వైద్యశాలగా తీర్చిదిద్ది మెరుగైన వైద్యం అందించేం దుకు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. అందులో తన వంతు సాయంగా దుప్పట్లు అందజేసి నట్లు తెలిపారు. దుప్పట్లు అందజేసిన శ్రీనివాసులురెడ్డిని వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ అబ్దుల్ కలాం అభి నందించారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు తిప్పలూరి శ్రీనివాస్, వెంకటేష్, మునగా మాలకొండ య్య, మస్తానయ్య, నవీన్, చెన్న కేశవులు పాల్గొన్నారు.

## కట్టవారిపాలెంలో పొలం పిలుస్తుంది




కొండెపి, మేజర్‌న్యూస్: మండలంలోని ఇలవర కట్టవారి పాలెం గ్రామాలలో గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలలోనే పంట పొలాలను పరిశీలించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి డి.విజయ్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా హార్టీకల్చర్ అధికారి ప్రత్యూష మాట్లాడుతూ లక్ష రూపాయల సబ్సిడీతో మినీ ట్రాక్టర్లు ఉన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఓ సుజాత, వెంకటనారాయణ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## పొలం పిలుస్తుంది కార్యక్రమం



పిట్టల వాని పాలెం మేజర్ న్యూస్ : పిట్టల వాని పాలెం మండలం కోమలి, సంగుపాలెం కోడూరు రైతు సేవ కేంద్ర పరిధిలో రైతులకు పొలం పిలుస్తుంది కార్యక్ర మా న్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బాపట్ల సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు ఏ లక్ష్మీ విచ్చేసి ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న వరి పై వచ్చు పురుగులు, తెగుళ్ల దాని నివారణకు మనం చేయవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కోమలి సర్ప ంచ్ నాగిరెడ్డి, సంగు పాలెం కోడూరు ఎంపీటీసీ గంగ య్య, కోడూరు సర్పంచ్ శ్రీనివాసరావు, వ్యవసాయ విస్త రణ అధికారి సిఎస్ సుదర్శన్ రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు, పంచాయతీ సెక్రటరీ రైతులు పాల్గొన్నారు.

## మద్దులూరులో 'పొలం పిలుస్తోంది'



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎం.వేములపాడు, మద్దులూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం గురువారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఏవో పి.పావని రైతులతో మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం ఉద్దేశం సాగు చేసిన పంటలను పరిశీలించి, సకాలంలో చీడపీడలను గుర్తించి వాటికి తగు సూచనలు, సలహాలు చేయడం ఆధునిక సేద్య విధానాలను అన్నదాతలకు చేరువ చేయడం లక్ష్యంగా నిర్వహించబడుతుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మార్కెటింగ్, ఆత్మ, డైరీ, మత్స్య, పట్టు పరి శ్రమ, బ్యాంకింగ్, అటవీ, ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ విభాగాల అధికారులు పాల్గొని అన్నదాతల సందేహాలకు నివృత్తి చేస్తారని తెలియజేశారు.

# లీకేజ్ పైపుల నిర్మాణ పనుల పరిశీలన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో వాటర్ ట్యాంక్‌లో నుంచి వస్తున్న పైపులు అక్కడక్కడ డ్యామేజ్ కావడంతో వాటిని గురువారం పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య పరిశీలించారు. వెంటనే లీకేజ్ పైపుల నిర్మాణం పనులను మొదలుపెట్టారు. గ్రామాలు ఎక్కడ కూడా రక్షిత మంచినీటి వస్తున్న నీటిని ఎవరికి గ్రామాల ప్రజలు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో ఈ లీకేజ్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామాలు అభివృద్ధికి చెందాలంటే గ్రామ ప్రజల సహకారం ఎంతో అవసరం అన్నారు. పంచాయతీ కార్యదర్శి బ్రహ్మయ్య వెంట ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పాల్గొన్నారు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం గిద్దలూరు ఎన్‌జీఓ కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈ నెల 6, 7, 8వ తేదీలలో విజయ నగరంలో జరిగే ఏ.పి.టీ.ఎఫ్ 80వ రాష్ట్ర విద్యావైజ్ఞానిక ఓక్ మహాసభలకు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర కౌన్సిలర్ వై.శ్రీనివాసులు కోరారు. ఈ మహాసభలలో దీర్ఘ కాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉపా ధ్యా య సమస్యల గురించి తీర్మానాలు చేస్తారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఏ.పి.టీ.ఎఫ్ అదనపు కార్యదర్శి ఎస్.హెచ్ కబీర్, ఏ.పి.టీ.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు టీ.పాండు రం గస్వామి, ఏ.పి.టీ.ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.పాండు, జిల్లా ఏ.పి.టీ.ఎఫ్ కార్యవర్గ సభ్యులు డి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ప్రొఫెసర్‌కి వీడ్కోలు సభ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాలలో పది సంవత్సరాలు ఏడు నెలలుగా బోధనలో డాక్టర్ విమల అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తూ కృషి విజ్ఞాన కేంద్రం, కొండంపుడి అనకాపల్లి జిల్లాకు బదిలీ అయ్యి వెళ్ళటం జరిగింది. పది సంవత్సరాలు ఏడు నెలల్లో తన బోధన విషయంలో ఎంతో సహాయపడిన ప్రతి ఒక్క అసోసియేట్ డీన్స్ కు తనతో పని చేసిన సహా ఉద్యోగులందరికీ కూడా కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా విద్యార్థులకు కూడా తన శుభాలు తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులతో కలిసి పరిశోధన, విస్తరణ విభాగంలో పని చేయటానికి అవకాశం కల్పించిన ఆచార్య ఎస్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క యాజమాన్యానికి కూడా ధన్యవాదాలు తెలియజేశారు.

# రాత్రి వేళలో గస్తి ముమ్మరం చేయాలి: పట్టణ సీఐ ఆర్ అహ్మద్ జానీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాత్రి సమయాలలో పట్టణంలో గస్తీ ముమ్మరం చేయాలని విధులలో నిర్లక్ష్యం విడాలని పట్టణ నైట్ బీట్ పోలీసులకు సూచించారు పట్టణ సీఐ ఆర్ అహ్మద్ జానీ. బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో నైట్ బీట్ కానిస్టేబుల్ లకు హోంగార్డులకు పట్టణ సీఐ విధుల పట్ల పలు సూచనల చేశారు. సమస్యాత్మకమైన ప్రాంతాలను ఎప్పటికప్పుడు సందర్శించి పాత నేరస్తుల నడవడికలపై నిఘ పెంచాలని రాత్రి వేళల్లో సంచరిస్తున్న అనుమానిత వ్యక్తులు వద్ద వివరాలు సేకరి ంచాలని పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తే నేరనియంత్రణ అదుపులో ఉంటుందని పోలీసులను అప్రమత్తం చేస్తూ పలు సూచనలు చేశారు.

## శ్రీశైలం బస్టాండ్‌లో వాహన తనిఖీలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాలలోని శ్రీశైలం బస్టాండ్‌లో సాధారణ తనిఖీల్లో భాగంగా వాహనాలను తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనదారులు లైసెన్సులు కలిగి ఉండాలని, తప్పనిసరిగా హెల్మెట్ దరించి వాహనాలు నడపాలని సూచించారు. అనంతరం పరిమితికి మించి శ్రీశైలం దైవ దర్శనార్థం వెళ్తున్న భక్తుల వాహనాలు తనిఖీ చేసి ధ్రువ పత్రాలు పరిశీలించారు. టాటా ఏసీ ట్రాలీ వాహనంలో పరిమితికి మించి భక్తులు ప్రయాణించటంతో వాహనానికి అపరాధ రుసుము విధించారు, అధిక లోడుతో ఇలా ఘాట్ రోడ్లో ప్రయాణిస్తే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని మం దలిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహేష్, పోలీస్ సిబ్బ ంది, శ్రీనివాసులు, నారాయణ, యాసీన్, తదితరులు పాల్గొన్నారు.

## దేవిశరన్నవరాత్రి మహొ త్సవాలు ప్రారంభం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పల్లెకోన గౌడ పాలెం రామ మందిరం నందు దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ప్రత్యేక పందిళ్లు ఏర్పాటు చేసి,అమ్మవారి ప్రతిమను ప్రతిష్టించారు.అమ్మవారికి అద్దేపల్లి ప్రసాదు-లక్ష్మి సుందరి ఉదయ పావని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. వేద పండితులు దంపతులచే ప్రత్యేక పూజలు జరిపించారు.ఈ కార్యక్రమాలను గౌడ సంఘం పెద్దలు యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పర్యవేక్షించారు.

## బాల త్రిపుర సుందరి అవతారంలో దుర్గమ్మ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం భీమా వారి పాలెం శ్రీ కోదండ రామాలయంలో జరుగుతున్న దుర్గాదేవి నవరాత్రుల పూజల్లో భాగంగా మొదటి రోజు బాలత్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి స్వర్ణలత పేర్కొన్నారు. మండలంలోని అనంతవరం, వెలగపూడి గ్రామాలలో గురువారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్ర మంలో పాల్గొని ప్రభుత్వ పథకాలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అనంతవరం గ్రామ సర్ప ంచ్ శ్రీనివాసరాజు, ఉప సర్పంచ్ కసు కుర్తి భాస్కరరావు, ఎంపీటీసీ కసుకుర్తి కోటేశ్వరరావు, వెలగపూడి లో మాజీ సర్పంచ్ కోటపాటి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కాపు శ్రీను, సచివాలయం, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రైతుల భాగస్వామ్యంతో సత్ఫలితాలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: రైతులందరు వ్యవసాయంలో చేపట్టే కొన్ని పనులు సమిష్టి భాగస్వామ్యంతో సత్ఫలితాలు వస్తాయని దర్శి 48:సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె.బాలాజీ నాయక్ అన్నారు. గురువారం మండంలోని దారంవారిపాలెం, మన్నేపల్లి, తురకపాలెం గ్రామ రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ మొక్కజొన్న కాండం తొలుచుపురుగు, కత్తిర పురుగు నివారణకు, యాంత్రిక, భౌతిక, జీవ నియంత్రణ, రసాయన పద్దతులను అవలంభించాలని, సమష్టిగా, ఒకవైపు రైతులందరు, భాగస్వామ్యంతో చేయాలని మండల వ్యవసాయాధికారి బి. ప్రసాదరావు తెలిపారు. సబ్సిడీపై డ్రిప్పు పైపులు, స్పింకర్లు ఇవ్వాలని సర్పంచ్ మంచాల వెంకటేశ్వర రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు భార్గవి, నవీన్, బ్రహ్మయ్య, రైతులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులతో నెలకొరిగిన భారీ వృక్షాలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పలుగ్రామాలలో గురువారం ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిశాయి. ఈదురు గాలులతో భారీ వృక్షాలు నేల కొరిగాయి. దీనితో పలు గ్రామాలలో చెట్లు నేల కొరిగాయి. అద్దంకి దర్శి ప్రధాన రహదారిలో చెట్లు నేల కొరిగాయి. ప్రధాన రహదారిలో రెడ్డి నగర్ వద్ద భారీ వృక్షం నేల కొరిగి రోడ్డు పై పడింది. దీనితో అద్దంకి దర్శి రహదారిలో రెండు గంటలు పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. ముండ్లమూరు ఎస్ఐ నాగరాజు జె.సి.బి సహాయంతో భారీ వృక్షాని తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్దరించారు.